News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :94 | ఖమ్మం | మంగళవారం, మే 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

- ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం
- రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన

# పాలనలో కొత్త ట్రెండ్

- సీఎంలతోనే హోంశాఖలు
- ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు
- నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది
- లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్‌గా ఉంటుంది.
- ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు
- సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ కట్టబెట్టేవారు
- దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు



హైదరాబాద్

ఈ దేశంలో కొత్త ట్రెండ్ పాలనలో సాగుతోంది. ముఖ్య మంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు. నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలక మైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్ గా ఉంటుంది. రాజకీయంగా కూడా ఈ శాఖకు ఉన్న గ్లామర్ వేరుగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు. సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ వివరాలు 2లో..



## నేడు, రేపు వర్షాలు

- రెండు రోజుల తర్వాత నుంచి మరింత పెరగనున్న ఎండలు
- రాష్ట్రంలో రెండు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- రెండు రోజుల తర్వాత నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరింత పెరగనున్న ఎండ తీవ్రత



## రోడ్లపై నమాజ్ వద్దు..

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..?
- ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే.
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు



## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

- సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదు
- చర్చలతోనే శాంతి స్థాపన.. నార్వేలో ప్రధాని మోదీ వ్యాఖ్య
- రష్యా-ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలి

## సింహాల రక్షణకూ 'ఏఐ'




- గిర్ అడవుల్లో పైలట్ ప్రాజెక్టు
- ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎలా పనిచేస్తుంది
- ఎక్కడికక్కడ సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేల ఏర్పాటు
- వాహనాల వేగ పరిమితి గంటకు 30 కి.మీ మాత్రమే
- అతివేగంతో దూసుకెళ్తే, కమాండ్ కంట్రోల్ సెంటరుకు అలర్ట్
- రైల్వే ట్రాక్‌పై సింహం అడుగుపెట్టగానే అలర్ట్

## తెలంగాణ వడ్లకు కర్ణాటకలో భారీగా డిమాండ్

- ప్రధాన కారణం అదే
- తుంగభద్ర డ్యాంకు మరమ్మతులతో 3 కీలక జిల్లాల్లో క్రాప్ హాలిడే
- కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడున్న సర్కారు



హైదరాబాద్

రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో వస్తున్న వడ్లలో సన్నాలకు పక్క రాష్ట్రాల్లో డిమాండ్ బాగా ఉంది. మరీ ముఖ్యంగా కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అయితే నారాయణపేట, గద్వాల జిల్లాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో పండించిన సన్న ధాన్యాన్ని అధికంగా కర్ణాటక వ్యాపారులే పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. ప్రస్తుతం వివరాలు 2లో..

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

- ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు
- కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్





## చైనాలో భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం

# సోషల్ మీడియా పోస్టులపై నిఘా

- శాంతి-భద్రతల పరిరక్షణలో సరికొత్త అస్త్రం 'సాక్ఐ'..
- ఏఐతో సోషల్ మీడియాపై నిరంతర నిఘా
- హైదరాబాద్ సిటీ పోలీసులు సోషల్ మీడియాలో విద్వేషాలు, తప్పుడు ప్రచారాలను గుర్తించి అరికట్టేందుకు ఏఐ ఆధారిత 'సాక్ఐ'
- ఈ వ్యవస్థ ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలను పోలీసులు సమర్థంగా పర్యవేక్షించనున్నారు
- దీంతో పోలీసులకు నేరాలను అరికట్టేందుకు పోలీసులకు సరికొత్త అస్త్రం దొరికినట్లయింది.




హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం, సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపేందుకు సోషల్ మీడియా అబ్జర్వేషన్ అండ్ సైబర్ ఇంటెలిజెన్స్ పేరుతో సరికొత్త కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్‌ను ప్రారంభించింది. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆన్‌లైన్ వేదికలపై తప్పుడు ప్రచారాలు చేసే వారిని పసిగట్టడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ఈ అత్యాధునిక వ్యవస్థను హైదరాబాద్ పోలీస్ ఐటీ విభాగం రూపొందించింది. గతంలో సోషల్ మీడియా పర్యవేక్షణకు భారీగా సిబ్బంది అవసరమవ్వడమే కాకుండా గంటల తరబడి మాన్యువల్‌గా శ్రమించాల్సి వచ్చేది. కానీ ఈ 'సాక్ ఐ' ద్వారా ఇకపై అన్నీ ఆటోమేటెడ్ పద్ధతిలో నిరంతరాయంగా వివరాలు 2లో..

## నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం
- నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ
- ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ



# సోషల్ మీడియా పోస్టులపై నిఘా..

-మొదటిపేజీ తరువాయి

జరుగుతాయి. దీనిలోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ డ్యాష్‌బోర్డ్ ద్వారా డయల్ 100 కాల్స్, అంతర్గత నిఘా సమాచారం, నగరంలో జరుగుతున్న ప్రధాన ఘటనల వివరాలను ఒకే చోట క్రోడీకరించి అధికారులకు పూర్తి స్థాయి క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తుంది.

**అద్భుతాలు చేస్తుంది..**

సాక్ ఐ తన ప్రయోగాత్మక దశలోనే అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన పురానాపూల్ ఎక్స్ రోడ్ ఘటనకు సంబంధించి 85 ద్వేషపూరిత, మతపరమైన సున్నితమైన అంశాలను, అలాగే గుడిమల్కాపూర్ వివాదానికి సంబంధించి పలు సోషల్ మీడియా ఖాతాలలో ఉన్న 126 పోస్ట్‌లను ఇది గుర్తించింది. ఇటువంటి కంటెంట్‌ను సకాలంలో తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టడం ద్వారా శాంతి సామరస్యాలను కాపాడటమే కాకుండా, విద్వేషాలను రేకెత్తించే వారిని గుర్తించడం సాధ్యమైంది.

**సోషల్ మీడియా పోస్టులపై నిఘా..**

ప్రత్యేకించి మాదకద్రవ్యాల సరఫరా, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ వ్యవస్థ దృష్టి పెడుతుంది. చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్, సైబర్ బుల్లింగ్, స్టాకింగ్ వంటి అంశాలను ఏఐ మోడల్స్ స్వయంగా గుర్తించి అప్రమత్తం చేస్తాయి. పోస్టుల తీవ్రతను బట్టి వాటిని హై, మీడియం, లో రిస్క్ కేటగిరీలుగా విభజించి, అభ్యంతరకర పోస్టులను తొలగించేలా సంబంధిత సోషల్ మీడియా సంస్థలకు నివేదిస్తుంది. నేరగాళ్ల నెట్‌వర్క్ విశ్లేషణ చేసే సామర్థ్యం ఈ అప్లికేషన్ ప్రత్యేకత కావడంతో, వివాదాస్పద




పోస్టులను పదే పదే షేర్ చేసే వారిని, వాటిని వైరల్ చేసే ఖాతాలను ఇట్టే పట్టేస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా ఇది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది.

**పోలీసులకు వెంటనే అలర్ట్**

ప్రతి ఫిర్యాదుకు ఒక యూనిక్ ట్రాకింగ్ నంబర్ కేటాయించి, అది పరిష్కారమయ్యే వరకు ఎండ్-టు-ఎండ్ మానిటరింగ్ చేస్తుంది. నగరంలో ప్రతిరోజూ జరిగే నిరసనలు, ర్యాలీలు, మతపరమైన ఊరేగింపుల వంటి కార్యక్రమాలపై ముందస్తు నిఘా ఉంచేందుకు 'ఈవెంట్ బేస్డ్ మానిటరింగ్' ఫీచర్‌ను ఇందులో పొందుపరిచారు. నిర్ణీత కీవర్డ్స్ ఆధారంగా సోషల్ మీడియా కార్యకలాపాలను ట్రాక్ చేస్తూ, ఏదైనా ముప్పు పొంచి ఉంటే వెంటనే పోలీసులను అప్రమత్తం చేస్తుంది.

అలాగే నేర పరిశోధనలో కీలకంగా మారిన రాజవీ×చీ, రూ×చీ వంటి ఇన్వెస్టిగేషన్ టూల్స్ ఇందులో అంతర్భాగంగా ఉండటంతో సైబర్ కేసుల ఛేదన సులభతరం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పబ్లిక్ ప్రొఫైల్స్, కీవర్డ్స్ ఆధారంగా సెర్చ్ చేసే సామర్థ్యం ఉన్న గ్లోబల్ సెర్చ్ ఇంజిన్ ద్వారా ఏదైనా అంశంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను, వస్తున్న కథనాలను తక్షణమే విశ్లేషించే వీలు కలుగుతుంది.

**విప్లవాత్మక మార్పులు**

అత్యాధునిక ఏఐ సాంకేతికతతో కూడిన ఈ 'సాక్ ఐ' వ్యవస్థ పోలీసుల పనిభారాన్ని తగ్గించడమే కాకుండా, నేర నివారణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "సమాజంలో అశాంతిని రేకెత్తించే శక్తుల ఆటకట్టించేందుకు, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ ఏఐ వ్యవస్థను రూపొందించాం. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరగాళ్లు సామాజిక మాధ్యమాలను అస్త్రంగా చేసుకుంటున్న తరుణంలో, అత్యాధునిక సాంకేతికతతో వారిని సమర్థంగా ఎదుర్కొంటాం" అని ఆయన స్పష్టం చేశారు.

# పాలనలో కొత్త ట్రెండ్

-మొదటిపేజీ తరువాయి

కట్టబెట్టేవారు. అయితే మారిన ట్రెండ్ లో చూస్తే ముఖ్యమంత్రులే ఇంతటి బరువైన శాఖను చూస్తున్నారు. తామే ఆ భారాన్ని మోస్తున్నారు. ముందే చెప్పినట్లుగా లా అండ్ ఆర్డర్ ఇపుడు రాజకీయాలను ప్రభుత్వాల తలరాతను శాసిస్తోంది. దాంతో పాటు ప్రభుత్వంలో నంబర్ టూ గా వేరెవరికో చాన్స్ ఇచ్చి తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకు అదేదో వన్ టూ రెండూ తామే ఉండాలన్న ఆలోచన కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తోంది. అందులే దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు. దళపతిగా వెండి తెరను ఏలిన విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక కీలక శాఖలను మంత్రులకు కేటాయించారు. ఆయనతో పాటు తొమ్మిది మంది మాత్రమే ఈ నెల 10న ప్రమాణం చేశారు. వారందరికీ తాజాగా ఆయన శాఖలు ప్రకటించారు. అందులో కీలకమైన హోం శాఖను విజయ్ తన వద్దనే ఉంచుకోవడం విశేషం. దాంతో ఆయన హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ప్రత్యక్ష బాధ్యతలను స్వయంగా నిర్వహించనున్నారు. ఒక విధంగా ముఖ్యమంత్రిగా బాధ్యలతో పాటు హోం శాఖ కూడా కీలకమే కానీ విజయ్ మాత్రం ప్రతిష్టగా తీసుకుని తమిళనాడులో లా అండ్ ఆర్డర్ కి తానే పూర్తి బాధ్యత వహించాలని అనుకుంటున్నారు. : ఇక తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే మొదటి నుంచి తన వద్దనే హోం శాఖను ఉంచుకున్నారు. తెలంగాణా కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్లు ఉన్నారు. కానీ ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తితో శ్రద్ధతో ఈ శాఖను రెండున్నరేళ్ళుగా చూస్తున్నారు.ఆయన స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలు సాధారణ పరిపాలన విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. అలా గట్టి హోం మంత్రిగానే పేరు తెచ్చుకున్నారు. ఇక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర హోం మంత్రిగానూ కొనసాగుతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా తన విధులతో పాటు ఈ పదవిని కూడా నిర్వహిస్తున్నారు. ఒక చాలెంజ్ గా ఆయన స్టేట్ లో లా అండ్ ఆర్డర్ ని నడిపిస్తున్నారుమమతా బెనర్జీని దించేసి పశ్చిమ బెంగాల్ కి తొమ్మిదవ ముఖ్యమంత్రిగా తాజాగా ప్రమాణం చేసిన సువేందు అధికారి హోం మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన రాష్ట్ర హోం కొండ ప్రాంతాల వ్యవహారాల విభాగ శాఖలను చూస్తున్నారు. బెంగాల్ లో లా అండ్ ఆర్డర్ కత్తి మీద సాము లాంటిది. దాంతో పాటు ఢీ అంటే ఢీ గా రాజకీయం సాగుతుంది. దాంతో సువేందు అధికారి ఈ అతి ముఖ్య బాధ్యతలను తానే భుజాల మీద వేసుకున్నారు. మంత్రి షేర్ చేసిన క్రేజీ వీడియో వైరల్ ఇక దక్షిణాన కేరళం రాష్ట్రానికి నిన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరయి విజయన్ మొదటి రెండవ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు రెండింటిలోనూ హోం మంత్రిగా తానే పనిచేశారు.ఆయన హోం శాఖతో పాటు సాధారణ పరిపాలన, నిఘా సమాచార సాంకేతిక శాఖలను కూడా తన వద్దే ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపారు. ఇదే తీరున చూస్తే మధ్యప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రి ఎవరూ లేరు. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రిని తీసుకోలేదు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నారు. వీరంతా అదే దారిలో : అంతే కాదు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రస్తుతం హోం వ్యవహారాలు న్యాయ శాఖలను నిర్వహిస్తున్నారు. ఆయన మార్చి 2022 లో మంత్రివర్గాన్నిఏర్పాటు చేసినప్పటి నుంచి హోం మంత్రిత్వ శాఖ తన వద్దనే ఉంచుకున్నారు. బీహార్ కి కొత్త ముఖ్యమంత్రి అయిన సామ్రాట్ చౌదరి హోం, సాధారణ పరిపాలన, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్, పౌర విమానయానం, ఎన్నికలు వంటి కీలకమైన, అత్యంత ప్రాధాన్యత గల పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఇతర క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా కేటాయించని అన్ని శాఖలను కూడా ఆయన తన వద్దే ఉంచుకున్నారు. ఇలా అనేక మంది ముఖ్యమంత్రులు హోం శాఖ తమ వద్దనే ఉంచుకున్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :** ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో నేటి నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. వరంగల్ వైపు వెళ్లే రహదారిని మూసివేయడంతో వాహనాలను జీఎస్ఐ, బీరప్పగడ్డ, ఉప్పల్ భగాయత్, ఓఆర్ఆర్ మార్గాలకు మళ్లించారు. ఉప్పల్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను నల్లచెరువు కట్టకు మార్చారు. హబ్సిగూడ-నాగోల్ మార్గానికి ఎలాంటి ఆంక్షలు లేవు. భారీ వాహనాలను హయాత్‌నగర్, ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ మీదుగా మళ్లించారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు అలర్ట్. ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గాను ఉప్పల్ రింగ్ రోడ్డు పరిధిలో నేటి (ఆదివారం) నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాచకొండ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రకటించారు. ఉప్పల్ సర్కిల్‌లో వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. నిర్మాణ సామగ్రి తరలింపు, పిల్లర్ల ఏర్పాటు పనుల దృష్ట్యా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున దారి మళ్లింపులు చేపట్టారు. ఇందులో భాగంగా ఉప్పల్ సర్కిల్‌లో ఉన్న వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను తాత్కాలికంగా నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు.రామంతాపూర్ లేదా హబ్సిగూడ వైపు నుంచి వరంగల్ మార్గంలో వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక భాగం నుంచి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని



చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గంలో ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ నగరంలోకి వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులోకి ప్రవేశించి నాగోల్ ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ తీసుకుని నగరం లోపలికి రావాల్సి ఉంటుంది.వరంగల్ నుంచి వచ్చే భారీ సరుకు రవాణా వాహనాలను ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్‌కు మళ్లిస్తారు. అదే విధంగా వరంగల్‌కు వెళ్లే భారీ వాహనాలను కూడా హయత్ నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్‌కు మళ్లించనున్నారు. ఇక పీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందే ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ప్రయాణించి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్‌కు చేరుకోవాలి. అక్కడ యూ-టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ నుంచి నాగోల్ వెళ్లాలన్నా.. నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లాలన్నా.. ఉప్పల్ భగాయత్ లేఔట్ మార్గాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. కాగా, హబ్సిగూడ నుంచి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని ఆ మార్గం యథాతథంగా కొనసాగుతుందని ఎంఎంసీ కమిషనర్ స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల పాటు వాహనదారులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.

## తెలంగాణ వడ్లకు కర్ణాటకలో భారీగా డిమాండ్

-మొదటిపేజీ తరువాయి

కర్ణాటకలోని తుంగ భద్ర డ్యామ్ 33 గేట్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఫలితంగా కర్ణాటకలోని రాయచూరి, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో క్రాప్ హాలిడే (పంట విరామం) ప్రకటించారు. అంతేకాదు బెంగళూరువాసులు తినే సన్న బియ్యం సింహభాగం ఈ ప్రాంతం నుంచే వెళ్లేదని పౌర సరఫరాల సంస్థ అధికారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాసంగి సన్న ధ్యానం కర్ణాటకలోని ఈ జిల్లాలకు ప్రస్తుతం గణనీయంగా వెళుతోందని తెలిపారు. ఇక రాష్ట్రంలోని వరి కోతలు ముందుగా మొదలయ్యే బోధన్? నియోజకవర్గం నుంచి దాదాపు రెండు లక్షల టన్నుల్ని ప్రధానంగా కర్ణాటక, మహారాష్ట్ర వ్యాపారులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

**ఆంధ్ర వ్యాపారులు, రైస్ మిల్లర్లు సైతం**

ఏపీ వ్యాపారులు, రైస్ మిల్లర్లు రైతుల నుంచి సన్నధాన్యం భారీగా కొంటున్నారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల నుంచి ఏపీ, చెన్నై వ్యాపారులు మధ్యవర్తుల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మిర్యాలగూడలో పెద్ద సంఖ్యలో ఉండే మిల్లర్లు సైతం రైతుల నుంచి సన్న ధాన్యం కొంటున్నారు. యాసంగి సీజన్‌లో 90 లక్షల టన్నుల ధాన్యం కొంటామని పౌర సరఫరాల శాఖ ప్రకటించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితుల్ని పరిశీలిస్తుంటే 75-80 లక్షల టన్నుల్లోపే ఉండొచ్చని పౌర సరఫరాల సంస్థ అధికారి అభిప్రాయపడ్డారు. సన్నధాన్యాన్ని ఇతర రాష్ట్రాల వ్యాపారులు కొంటుండటమే ప్రధాన కారణమని అన్నారు.

**కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో శ్రీ లక్ష్మీ గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్కారు ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

**కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు**

ఇదిలా ఉండగా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. పండించిన పంట అమ్ముకునేందుకు రైతులకు కష్టాలు తప్పట్లేదు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్లు సాగక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పండించిన పంట అకాల వర్షాలకు తడిస్తే తమ పరిస్థితి ఏంటని అన్నదాత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు, రేపు వర్షాలు



ద్రోణి, ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ, రేపు, ఎల్లుండి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి,వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి,జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు నల్గొండ, రంగారెడ్డి,సంగారెడ్డి,వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 21 వరకు అప్రమత్తంగా ఉండాలి : మరోవైపు ఎల్లుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండ తీవ్రత మరింత పెరగనుంది. రానున్న 4 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, వడగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 21 వరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

**క్యుములోనింబస్ మేఘాల కారణంగా వర్షాలు**

ఈ రోజు 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రత ఉండటంతో 7 జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది. మంగళవారం 5 జిల్లాలు, బుధ, గురువారాల్లో 7 జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో క్యుములోనింబస్ మేఘాల కారణంగా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

**నిప్పుల కుంపటిలా మూడు జిల్లాలు**

రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో ఉత్తర తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు అల్లాడిపోతున్నాయి. ఆదివారం పగటిపూట నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు నిప్పుల కుంపటిని తలపించాయి. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలో 45.7 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. కాగా మోస్రా, భీమ్‌గల్ మండలాల్లో వడగాలులు వీచాయి. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. కాగా దస్తూరాబాద్, తానూరులలో వడగాలులు నమోదయ్యాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## కరీంనగర్ మంత్రులకు పవర్ కట్

**కరీంనగర్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తన కేబినెట్‌ను పూర్తిస్థాయిలో విస్తరించకుండా ఇప్పటికీ ఎమ్మెల్యేలను ఊరిస్తున్నారు. అసంతృప్తి వ్యక్తమైన ప్రతీసారి విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. అయితే రెండున్నరేళ్లుగా కోఆర్డినేషన్‌తో పాలన సాగిస్తున్నారు. కరీంనగర్ మంత్రులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సీఎం పాల్గొనే ప్రతీ కార్యక్రమంలో పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. అయితే తాజాగా సీఎం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఉమ్మడి జిల్లాకు చెందిన శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు తొలిసారి ఎమ్మెల్యే అయి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పవర్ కట్ చేశారు.సీఎంఆర్ఎఫ్ విషయంలో నిన్నటి వరకు మంత్రులు తమ ఉమ్మడి నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సిఫార్సు చేయడానికి సౌలభ్యం ఉండేది. కానీ ఇప్పుడు ఆ వెసులుబాటును కట్ చేశారు. ఇకపై ముగ్గురు మంత్రులు ఉమ్మడి జిల్లా వరకు మాత్రమే సిఫారసు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో చేస్తే పరిగణనలోకి తీసుకోరు.సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి దరఖాస్తులు, చెక్కుల సవరణ ప్రక్రియలను పూర్తిగా డిజిటల్ పరిష్కారంగా మార్చారు. ఇది అభ్యర్థుల సమాచార నమోదు నుంచి చెక్కుల పంపిణీ, భౌన్స్ వరకు ట్రాక్ చేయడానికి, మినహాయింపులు తగ్గించడానికి, మేనేజిమెంట్‌లో జోక్యాలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పాలనలో పత్రాలు, నిర్ణయాలపై పారదర్శకతతో పాటు వేగవంతమైన తనిఖీలు కూడా సులభమవుతాయి.సిఫార్సుల పరిమితి స్థానిక స్థాయిలో నిధుల సమకూర్పు ఫోకస్‌ను పెంచే అవకాశం కలిగిస్తుంది. ఈ కారణంగా నియోజకవర్గ ధోరణుల పరంగా మంత్రుల బాధ్యతలు స్పష్టమవుతాయి. మరిన్ని పారదర్శక చర్యలు వల్ల సిఫార్సుల వ్యక్తిగత నియంత్రణ పెరుగుతుంది. అయితే రాజకీయసంబంధాలలో వ్యతిరేక భావనలను పెంచే అవకాశం ఉంది. డిజిటలైజేషన్ దశ అధికారిక ప్రక్రియలను వేగవంతం చేసినప్పటికీ, సాంకేతిక ప్రాప్తి లేని ప్రాంతాల ప్రజల కోసం సాయంగా ఏర్పాటు చేయకపోతే కొందరు లబ్ధిదారులు నష్టపోయే అవకాశముంది.ఈ నిర్ణయం మంత్రుల రాజకీయ వ్యూహాలకు, స్థానిక అభివృద్ధి ప్రాధాన్యాలకు ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోనే ఫోకస్ పెరగడంతో మెరుగైన సామాజిక బహుమతి కార్యక్రమాలు సాధ్యమవుతాయని సమర్థకులు అంటున్నారు. మరోవైపు, రాష్ట్రీయ స్థాయిలో సమానమైన ప్రాజెక్టుల కోసం పోటీ తగ్గడంతో కీలక ప్రాజెక్టులకు సమయస్ఫూర్తి తగ్గే ప్రమాదం ఉండొచ్చు

## ఎమ్మార్వో, ఎస్ ఐ, కి మెడికల్ షాపుల యాజమాన్యం వినతిపత్రం,

- మే 20న దేశవ్యాప్త బంద్ ముందస్తు నోటీస్



మే 18 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలం, అఖిల భారత ఔషధ విక్రేతల సంఘం (ఏఐఓసీడీ) పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌ను పురస్కరించుకుని.. చేగుంట మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తోడుపునూరి రాజు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివప్రసాద్‌కు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చైతన్య కుమార్ రెడ్డికి ముందస్తు సమాచార వినతిపత్రాన్ని అందజేశారు; ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ సాగుతున్న అక్రమ ఆన్‌లైన్ ఫార్మసీలను తక్షణమే అరికట్టాలని, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ల (ప్రిడేటరీ ప్రైసింగ్) విధానాల వల్ల చిన్న, మధ్యతరహా మెడికల్ షాపుల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు విక్రయించడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని పేర్కొంటూ.. గతంలో కోవిడ్ సమయంలో తెచ్చిన తాత్కాలిక సడలింపుల జీవోలను ( జి ఎస్ ఆర్ 220(ఈ ), జి ఎస్ ఆర్ 817(ఈ )) వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు; దేశవ్యాప్తంగా 12.40 లక్షల మంది ఔషధ విక్రేతల జీవనోపాధిని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి తాము చేస్తున్న ఈ సమ్మెకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అసోసియేషన్ వెంకటరమణ, డాక్టర్ రమేష్, అయిత రఘు రాములు, చోల్లేటి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, చంద్రశేఖర్, సురేష్, ప్రకాష్, సత్యనారాయణ, రమేష్, ప్రశాంత్, ఎల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పారదర్శకంగా నిర్వహించాలి,

- డిప్యూటీ తహసిల్దార్ రమేష్,




మే 18 సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండల కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో సెన్సెస్ 2027 మొదటి దశ ఇండ్ల గణనను చేగుంట డిప్యూటీ తహసిల్దార్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల గణన ను పారదర్శకంగా నిర్వహించాలని, సెన్సెస్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు పాటించాలని, వారు విధించిన గడులోపు పూర్తిచేయాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ చల్లా లక్ష్మణ్, రమాదేవి, ఏనిమరేటర్ విజయ లత తదితరులు పాల్గొన్నారు,

## రాజిరెడ్డి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయిని రాజిరెడ్డి ఆదివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ క్రమంలోనే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ.. ఫౌండేషన్ తరపున రూ. 10,000 (పది వేలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, సురేందర్, నాగయ్య, నర్సిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొని రాజిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాఘవను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన పులిపలుపుల మహేష్ గారి కుమారుడు రాఘవ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా బంజారాహిల్స్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా రాఘవను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ గారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. విరివెంట పుట్ట మల్లేష్ గౌడ్,పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, కూతటి అంజన్, జింకల భరత్ ఉన్నారు

# ఎంఎంఎస్ అప్లోడింగ్‌తో ఉపాధి హామీ పనుల్లో అవస్థలు

- పని కంటే ఫోటోలకే ఎక్కువ సమయం
- ఫోటో తప్పితే వేతనం కట్ భయంలో కార్మికులు
- గ్రామీణ ప్రాంతాల్లో ఎంఎంఎస్ విధానంపై అసంతృప్తి




సి కే న్యూస్ ప్రతినిధిఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 18 2026: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈజీఎస్ ఉపాధి హామీ పథకంలో ఎంఎంఎస్ (మొబైల్ మానిటరింగ్ సిస్టమ్) అప్లోడింగ్ విధానం కార్మికులకు, ఫీల్డ్ సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రతి రోజు పనికి హాజరైన కార్మికుల ఫోటోలను ఉదయం, సాయంత్రం సమయాల్లో తప్పనిసరిగా యాప్ ద్వారా అప్లోడ్ చేయాల్సి ఉండటంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సరిగా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. కొండప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, చెరువుల దగ్గర పనులు జరుగుతున్న చోట్ల సిగ్నల్ అందక ఫోటోలు అప్లోడ్ కావడం లేదు. దీంతో పని చేసిన కార్మికుల హాజరు నమోదు కాకపోవడంతో వేతనాల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉదయం పనులు ప్రారంభించే ముందు ఫోటో తీసి అప్లోడ్ చేయాలి, తిరిగి సాయంత్రం పనులు ముగిసిన తర్వాత మరోసారి ఫోటో తీసి పంపాలి అనే నిబంధన వల్ల సమయం వృథా అవుతోందని ఫీల్డ్ అసిస్టెంట్లు చెబుతున్నారు. ఒకేసారి వందల మంది కార్మికులను నిలబెట్టి ఫోటోలు తీసే ప్రక్రియలో గందరగోళం నెలకొంటోందని అంటున్నారు.

కొన్ని సందర్భాల్లో యాప్ సరిగా పనిచేయక హ్యాంగ్ అవడం, సర్వర్ సమస్యలు రావడం, ఫోటోలు అప్లోడ్ అయినా తిరిగి కనిపించకపోవడం వంటి సాంకేతిక లోపాలు కూడా తరచూ ఎదురవుతున్నాయి. దీంతో అధికారులు మళ్లీ మళ్లీ ఫోటోలు తీసి పంపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

వృద్ధులు, మహిళా కార్మికులు తీవ్ర ఎండలో గంటల తరబడి నిలబడాల్సి రావడం మరో సమస్యగా మారింది. ఫోటో క్లియర్‌గా రాకపోతే మళ్లీ నిలబడమని చెప్పడంతో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు మొబైల్ ఫోన్ బ్యాటరీలు అయిపోవడం, ఇంటర్నెట్ డేటా సమస్యలు రావడం వల్ల హాజరు నమోదు కాకపోతుందనే భయం వారిలో నెలకొంది.

ప్రభుత్వం పారదర్శకత కోసం ఈ విధానాన్ని తీసుకువచ్చినప్పటికీ గ్రామీణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ విధానం అమలు చేయడం, ఒకసారి మాత్రమే హాజరు నమోదు చేసే అవకాశం కల్పించడం, యాప్‌లో సాంకేతిక లోపాలను పరిష్కరించడం అవసరమని అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలను గుర్తించి ఎంఎంఎస్ అప్లోడింగ్ విధానాన్ని సులభతరం చేయాలని కార్మికులు కోరుతున్నారు.

## యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి గర్వకారణం కావాలి : మంత్రి వాకిటి శ్రీహరి

- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యువజన -- క్రీడా వారోత్సవాలు ప్రారంభం
- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఎల్‌బీ స్టేడియంలో జుంబా, 5 కిలోమీటర్ల వాకథాన్, యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ప్రారంభం
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి




సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యువజన మరియు క్రీడా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జుంబా కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు ఇస్మాయిల్ బేగ్ నాగపురి రమేష్ అర్జున అవార్డు గ్రహీతలు దీప్తి జీవన్ జీ అను కుమార్ యమ, యువ అథ్లెట్ అకిరా నందన్ తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి పాల్గొని యువతతో కలిసి ఉత్సాహంగా జుంబా చేశారు. అనంతరం నిర్వహించిన 5 కిలోమీటర్ల వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో యువత, క్రీడాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. స్టేడియం మొత్తం యువత నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యువత శక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కనీసం రెండు గంటలు మైదానంలో గడిపే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగిపోకుండా క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు. లి"ఓడిపోతే మళ్లీ గెలవాలనే ధైర్యం నేర్పేది క్రీడలే" అని పేర్కొన్నారు. యువత తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని క్రీడలపై ఆశ, శ్వాస, ధ్యాస పెంచుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. భారతదేశం వంటి 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో రావాల్సినన్ని పతకాలు రాకపోవడం బాధాకరమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ కంటే చిన్న దేశాలైన సౌత్ కొరియా వంటి దేశాలు ఒలింపిక్స్‌లో గణనీయమైన పతకాలు సాధిస్తున్నాయని గుర్తుచేశారు. మన యువతలో అపార ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం మరియు శిక్షణ కల్పిస్తే తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసేందుకు సీఎం కప్ వంటి పోటీలను నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో ఆడే అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యువత మరియు క్రీడాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువజన మరియు క్రీడా వారోత్సవాలు యువత తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. అలరించిన మెగా జుంబా. ఈ సందర్భంగా ఎల్బీ టెన్నిస్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన మెగా జుంబా కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఐదు కిలోమీటర్ల వాకతాను మంత్రులు వాకిటి శ్రీహరి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎల్బీ స్టేడియం,బషీర్ బాగ్, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం,, బూరుగుల రామకృష్ణారావు భవన్, ఈగల్ సర్కిల్ ఆర్ బి. ఐ , అసెంబ్లీ, కంట్రోల్ రూమ్ మీదుగా ఎల్బీ ఇండోర్ స్టేడియం జరిగిన వాకతాన్ కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎల్బీ ఇండోర్ స్టేడియంలో యోగ మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు, యువత , పారా క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు.. క్షేత్ర స్థాయి కమిటీల బలోపేతం ఢ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. సీతంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ క్షేత్ర స్థాయి కమిటీల బలోపేతంలో భాగంగా, పార్టీ సభ్యత్వం నమోదు సన్నాహక సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు:

పకడ్బందీగా డిజిటలైజేషన్: ఈసారి పార్టీ సభ్యత్వ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, పూర్తిగా డిజిటలైజేషన్ పద్ధతిలో అత్యంత పారదర్శకంగా నిర్వహించబోతున్నాం.

కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రక్షణ: సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క పార్టీ కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పక్కాగా అమలు చేయడం జరుగుతుంది.

బూత్ స్థాయి శిక్షణ.సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయడం మరియు పార్టీ ని బలోపేతం చెయ్యడం కోసం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి బూత్ నుండి ఇద్దరు క్రియాశీల కార్యకర్తలను ఎంపిక చేసి, వారికి పార్టీ తరపున సుశిక్షితులైన ట్రైనర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.

మన పార్టీ – మన బలం!

ఈ ప్రతిష్టాత్మక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, యువత, మరియు నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని, కలిసికట్టుగా విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు,మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరావు,మాజీ రైతు బందు నాయకులు మంకేనా రమేష్,మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, సీతంపేట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలూరి ప్రభాకర్,పార్టీ ఫౌండర్ మాజీ అధ్యక్షులు కేతినేని పుల్లయ్య,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు,బిఆర్ఎస్ అనుబంధ గ్రామ రైతు సంఘ అధ్యక్షులు కాటమనేని మహేష్,నాయకులు వెంకటి,గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. చింతకాని మండల నాయకులు అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ డ్రైవ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ బూత్ నుండి కార్యకర్తలను నమోదు చేస్తున్నారు. ముఖ్యమైన వివరాలు డిజిటల్ నమోదు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి మరియు పారదర్శకత కోసం, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిగా మొబైల్ యాప్ మరియు ఆన్‌లైన్ ద్వారా డిజిటల్‌గా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిక్షణ రాష్ట్రంలో ఉన్న మొత్తం 35,655 పోలింగ్ బూత్‌ల నుండి ఇద్దరు చొప్పున మొత్తం 71,310 మంది కార్యకర్తలకు ఈ డిజిటల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇన్‌ఛార్జ్‌ల నియామకం నమోదు ప్రక్రియను పర్యవేక్షించడానికి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులను జిల్లామరియునియోజకవర్గాలవారీగాఇన్‌ఛార్జ్‌లుగానియమించారు. సమన్వయ కమిటీలు స్థానిక స్థాయిలో సభ్యత్వాలను విజయవంతం చేయడానికి మండల మరియు గ్రామస్థాయిలో ఐదుగురు సభ్యులతో ప్రత్యేక సమన్వయ కమిటీలను ఏర్పాటు ఏర్పాటు చేస్తారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్, చింతకానిమండల కార్యదర్శి బొడ్డు రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు, గడ్డం శీను, మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోవుల నరసింహారావు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, బండి సైదులు, గోదా వెంకన్న, మరీదు మధు, మరీదు శ్రీను, ఐతం రమేష్, మంగరావు,ఐతం కాటయ్య, ఐతం కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.



- జిల్లా కలెక్టర్ అంకిత్.
- బూర్గంపాడులో వివిధ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 18,**తెలంగాణ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు మరియు సహాయక చర్యలపై సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందన, రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారుల తో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాణనష్టాన్ని నివారించడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించేలా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ( ఈ ఓ సి) నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి పాల్గొని, బూర్గంపాడులో నిర్వహిస్తున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ వివిధ శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రెస్క్యూ, పునరావాస చర్యలను పరిశీలించారు.

ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌కు ఆరవ బెటాలియన్ టీజీఎస్పీకి చెందిన కే. శంకర్, సీఆర్పీఎఫ్ కమాండర్ రాజేష్ దోగ్రా అబ్జర్వర్లుగా వ్యవహరించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను లైఫ్ జాకెట్లు, బోట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చడం, బాధితులకు త్రాగునీరు, భోజనం, వైద్య సేవలు, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించడం వంటి చర్యలను డెమో రూపంలో ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా మొత్తం 200 మందిని, 26 పశువులను సురక్షితంగా బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ బాధితులకు తక్షణ వైద్య సేవలు, ఆశ్రయం, త్రాగునీరు, ఆహార సదుపాయాలు కల్పించారు.

వివిధ శాఖల అధికారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పశుసంవర్ధక శాఖల సిబ్బంది సమన్వయంతో సేవలు అందించారు. గజఈతగాళ్ల సహాయంతో చేపట్టే రెస్క్యూ విధానాలను కూడా ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు.

బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, ఆపరేషన్ సెంటర్లు, వైద్య శిబిరాలను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బాధితులకు అందిస్తున్న త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాస సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలు, మందుల పంపిణీ, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి, పశువులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సిబ్బంది (ఈఎంసి), రెవెన్యూ సిబ్బంది బాధితులకు సమన్వయంతో సేవలు అందించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు అప్రమత్తత, శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడి అత్యవసర పరిస్థితుల్లో వారు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విపత్తుల సమయంలో "గోల్డె న్ అవర్"లో తీసుకునే చర్యలు ప్రాణ రక్షణకు కీలకమని, శాఖల మధ్య సమన్వయం ద్వారా తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేసే సామర్థ్యాన్ని ప్రదర్శించిందని, భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇలాంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, బూర్గం పహాడ్ తాసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు,ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్,ఎన్ ఎన్ సి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులను బీసీ ఏ లో చేర్చవద్దు అనే గంగపుత్రుల డిమాండ్ ను ఖండిస్తున్నాం.

- దేప శ్యాంసుందర్ ముదిరాజ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) మే 18:**ముదిరాజ్ కులస్తులను బిసి ఏలో చేర్చవద్దనే గంగపుత్ర సంఘం చేసిన ప్రకటనను ఖండిస్తున్నాం అని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు దేప శ్యాం సుందర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజులను బిసి ఏ లో చేర్చడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను చూసి ఓర్వలేక చేస్తున్న ఈ కుట్రలను తిప్పికొడతామని మీకు కావలసిన హక్కులను మీరు అడగవచ్చు కానీ , మేము అడిగే హక్కులను హరించవద్దని , భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన జనాభాలో ముదిరాజులే అత్యధికంగా ఉన్నారని తేటతెల్లమైందని , మేము కొత్తగా ఏమీ అడగడం లేదు , ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోనే అమలు చేయాలని అంటున్నాం. ఇటీవల ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి గారిని ముదిరాజ్ ఐక్య సంఘాలు కలిసి అడగగా,వారు ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసి , సానుకూలంగా స్పందించారని , బీసీ ఏ అమలుకు అడుగులు పడుతున్న ఈ తరుణంలో గంగపుత్రులు ఇలా సమావేశాలు ప్రెస్ మీట్ లు పెట్టడం సరికాదని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజులు చేస్తున్న పోరాటంలో అన్ని ముదిరాజ్ సంఘాలు పాల్గొని ఐక్య ఉద్యమాలు చేసి ఇలాంటి ప్రకటనలను ఖండించాలని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ కోరారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**
మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గంటెల విజయలక్ష్మి – సామేలు(లేటు) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో.. మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఈరోజు స్లాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్లాబ్ కార్యక్రమానికి సర్పంచ్ తాళ్లూరి స్వప్న హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో.. గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, అలవాల నాగేశ్వరరావు, దాసరి ఉపేందర్, గంటెల బాబురావు, తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం.. కాంగ్రెస్ తోనే సాధ్యం:

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) మే 18:**ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన పిసాటి అనూష, ఊదరి మధురిమ లకు మంజూరైన రూ.1,00,116 ల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచ్ జువ్వి నర్సింహ్మా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేసిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాచకొండ భార్గవ్, ఐతరాజు శారదలింగస్వామి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఊదరి రవి, వల్లబోతు నరేష్ లబ్ధిదారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకానీ లో ప్రారంభమైన యోగ డే కార్యక్రమం .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మరియు గౌరవ జిల్లా కలెక్టర్ స్వయంగా ఆదేశానుసారంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా యూత్ వీక్ యోగ సెలబ్రేషన్స్ మండలం కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి అనంతరం చింతకానీ గ్రామంలో 2ె వాక్ ను పూర్తి చేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు, చింతకాని తహసిల్దార్ బాబ్జి ప్రసాద్, చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, చింతకాని వీజూా అంగన్వాడీ టీచర్లు మరియు వివిధ గ్రామ సెక్రటరీ లు వార్డు మెంబర్లు, మనోహర్ బాబు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన షేక్ మహబూబ్‌కు ఘన సన్మానం



**మే (18) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయ ణఖేడ్ జిల్లా సంగారెడ్డి** తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ.వై.జె.ఎఫ్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన షేక్ మహబూబ్‌కు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన టీ.వై.జె.ఎఫ్ సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల నారాయణఖేడ్ ప్రాంత జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. షేక్ మహబూబ్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, అక్రిడిటేషన్, సంక్షేమ పథకాల అమలుకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఇబ్రాహీం, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అబ్దుల్ జబ్బార్, మండల అధ్యక్షుడు అంజనేయులు, యూనియన్ సభ్యుడు ఆనంద్ తదితరులు పాల్గొని షేక్ మహబూబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మసాగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంపీడీవో అనిల్ కుమార్




**సీకే న్యూస్ మే 18 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మండల ఎంపీడీవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది .ఈ కార్యక్రమానికి స్థానిక ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జానీ పాషా హాజరైనారు.

ఈ కార్యక్రమాన్ని స్థానిక ధర్మసాగర్ అమరవీరుల స్థూపం నుండి పోలీస్ స్టేషన్ వరకు ఫైకెన్ రన్నును వేసవికాలంలో విద్యార్థులు అందరు చేత ప్రారంభించినారు.

తదనంతరం ఎంపీడీవో అనిల్ కుమార్ ,ఎస్సై జానీ పాషా సర్పంచ్ జ్యోతి ఏలియా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ వేసవికాలంలో ఈ కార్యక్రమంలో పలుమారి ప్రఫుల్ల కుమార్, కొట్టే భానుచందర్, మరిపెల్లి ప్రవీణ్ చెరువతో ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకరమైన దినం, ఈ ముగ్గురికి అభినందనలు తెలియపరుస్తున్నాను, తెలంగాణ ప్రభుత్వం ఎంతో చొరవతో తీసుకొని ఇటువంటి కార్యక్రమం గ్రామాలలో చేయమని తెలియపరచడం ఎంతో గర్వకారణం .పిల్లలందరూ ఎక్కువ జామున్ ఉదయం 5 గంటలకు లేచి కాలకృత్యములను తీర్చుకొని, తమ శరీర అవయవములను కదిలించే పని మీరు నేర్చుకోవాలి, మనం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం పెరగాలంటే వ్యాయామం ముఖ్యం.అది విద్యార్థులందరూ గమనించాలి ,ఆరోగ్యమే మహాబలం అని మనకు పాఠ్యాంశంలో బోధిస్తున్నారు. పెద్దలు తెలియపరుస్తూ ఉన్నారు.ఎంతో మంది ఉపాధ్యాయులు సూచనలిస్తున్నారు.వాటిని మనం తూచా తప్పకుండా పాటించాలి, మన ఊరికి దగ్గరలో ఉన్న చెరువుగట్టు వద్ద మంచి వాతావరణం కలిగి ఉన్నది.కాబట్టి అక్కడ ఏర్పాటుచేసిన శారీరకదారుధ్యానికి సంబంధించిన మెటీరియల్సు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ధర్మసాగర్ ఉప సర్పంచ్ , వార్డు నెంబర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 18,**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత టూరిజం రంగంపై అవగాహన పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు.

టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మే 19న పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్‌నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న జిల్లాలోని యూట్యూబర్లతో సమావేశం, మే 22న బౌద్ధ రాక్ కేవ్స్ ప్రాంతంలో స్వచ్ఛత డ్రైవ్, మే 23న పాల్వంచలోని ఐడాక్‌లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు .

టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ" మరియు "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ" కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కోర్సుల ద్వారా పర్యాటక, పురావస్తు, మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు.

కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజును సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9849905722, 9849905723, ఈ-మెయిల్ ఐడి: ఖతీఎష్ఘువశీశ్రీశీస్త్రఎస్ట్రీఏస్త్రఖుఅశ్రీ.

## 02 కె రన్ ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని...

- గౌతమ్ పూర్ నుండి రుద్రంపూర్ ప్రగతి మైదానం వరకు టు కే రన్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 18,** ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా యువజనోత్సవ వారోత్సవాలు యూత్ వీక్ యోగ, ఏరోబిక్స్ 2 కే రన్ ప్రారంభం..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 18 మేనుండి 23 మే వరకు జిల్లా మండల స్థాయిలలో యువజన వారోత్సవాలు యూత్ వీక్ అత్యంత ఘనంగా గౌతమ్ పూర్ నుండి ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింపల్లి ఎంపీడీవో సుభాషిని టూ టౌన్ ఎస్ఐ కిషోర్ ఎం పి ఓ సంధ్య పాల్గొన్నారు.ప్రజా ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఫిట్ ఎ యాక్టివ్ తెలంగాణ అనే నినాదంతో యోగ, ఏరోబిక్స్ 2 కే మారథాన్ రన్ కార్యక్రమాన్ని గౌతమ్ పూర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుండి రుద్రంపూర్ సింగరేణి ప్రగతి వనం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా జండా ఊపి ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని.ఈ కార్యక్రంలో డ్వాక్రా మహిళలు యూత్, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎంపీడీవో సుభాషిని టు టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమ ద్వారానే ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉందని, ఆరోగ్య తెలంగాణ ఫిట్ ఫిట్ ఎ ఆక్టివ్ తెలంగాణ సాదన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడల ద్వారా చిన్న పిల్లల దగ్గర నుంచి అన్ని వయసుల వారు ఆరోగ్యం ఫిట్నెస్ కలిగి ఉండాలని అందరూ కుడా క్రీడలలో భాగస్వామిలవటం మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంపూర్ ఉపసర్పంచ్ గంగారం రుద్రంపూర్ ఉపసర్పంచ్ తోటరాజు వివోఏ లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు స్కూల్ టీచర్లు పంచాయతీ సెక్రటరీలు గౌతమ్ పూర్ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి...

మత పెద్దలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 18,** శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ ఎ ఎంఫంక్షన్ హాలు నందు పట్టణంలోని మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనల కు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణంలోని అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ పీస్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి లో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**సీ కే న్యూస్** జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించేశీదుకు గాను విస్తృత స్థాయిలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు.మే15 నుండి జూన్ 15 తేది వారకు నెల రోజుల పాటు నిర్వహించే రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పెనుగంగా భవన్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని శాఖ అధికారులు రెడ్ క్రాస్ సభ్యత్వాలను నమోదు చేసుకొని,నెలరోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సూచించారు.జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సభ్యత్వం స్వీకరించి రెడ్ సేవా కార్యకమాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గంగేశ్వర్,స్టేట్ ఎంసీ మెంబర్ విజయ్ బాబు,జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్ సామల ప్రశాంత్,బేల మండల్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ సామ రూపేష్ రెడ్డి,లైఫ్ మెంబర్ కిషన్ రావు,పాటర్న్ మెంబర్ మేకల వెంకటస్వామి,తుమ్మల వెంకట్ రెడ్డి,సంతోష్ తదితరులు ఉన్నారు.

# గజ్జ కట్టి ప్రజలను చైతన్యపరచిన తోటకూర సైదయ్య......!

- సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.
- కొత్త కాలనీ అభివృద్ధిలో సైదయ్యది కీలక పాత్ర.
- పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రం శెట్టి వెంకట రామారావు
- ఘనంగా తోటకూర సైదయ్య 23వ వర్ధంతి సభ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 18,** ప్రజా సమస్యలపై గజ్జ కట్టి ప్రజల్ని మేల్కొలిపి ఉద్యమాల బాట పట్టించిన కళాకారుడు కామ్రేడ్ తోటకూర సైదయ్య అని సిపిఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సోమవారం పట్టణంలో 14వ వార్డు కొత్త కాలనీలో సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన తోటకూర సైదయ్య 23వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నాటి చంద్రబాబు నాయుడు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ భుజాన గొంగళి వేసి కాళ్లకు గజ్జ కట్టి గ్రామ గ్రామాన కళారూపాలను తోటకూర సైదయ్య నాయకత్వంలో కళారూపాలు ప్రదర్శించారని అన్నారు. ఏజెన్సీ గద్దర్ అని కీర్తించబడ్డ సైదయ్య లేని రోడ్డు ప్రజానాట్యమండలికి తీరనిదని అన్నారు. ఒకే దేశం ఒకే మతం అనే నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని గడ్డం స్వామి ఆరోపించారు. సర్ పేరుతో దేశంలో అనేక రాష్ట్రాలలో మైనార్టీ ఓట్లను తొలగించిన మోడీ తెలంగాణలో సైతం ఓట్లను తొలగించే కుట్రలు ప్రారంభిస్తున్నారని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇందిరమ్మ రెండో విడతలోనైనా నిజమేనా అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని గడ్డం స్వామి డిమాండ్ చేశారు.

**కొత్త కాలనీ అభివృద్ధిలో సైదయ్య పోరాటాలు మరువలేనివి**

**యర్రం శెట్టి వెంకట రామారావు**

అశోక్ నగర్ కొత్త కాలనీ ఏర్పడ్డ ప్రారంభంలో కనీస మౌలిక సదుపాయాల కోసం సైదయ్య అనేక పోరాట నిర్వహించారని ఎర్రం శెట్టి వెంకట రామారావు అన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేని ఆ రోజులలో తోటకూర సైదయ్య పోడుతూరి పెద్దరాజు వంటి సిపిఐ ఎం నాయకులు చేసిన పోరాటం ఫలితంగానే కాలనీకి రహదారులు విద్యుత్ సౌకర్యం కలిగిందని అన్నారు. ఓవైపు ప్రజా కళాకారుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మరోవైపు కాలనీ అభివృద్ధి కోసం సైదయ్య కృషి చేశారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నేటి రాజకీయాలను చూస్తుంటే ఈ దేశం ఎటువైపు వెళుతుందో అర్థం కాని పరిస్థితిలనుకుంటుందని అన్నారు. ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుని కాపాడేందుకు కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పోరాడుతున్నారంటే దేశంలో ఆడపిల్లల రక్షణ ఏ పరిస్థితులలో ఉందో స్పష్టమవుతుందని వెంకట్రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ అమెరికా అధ్యక్షుడికి బానిసగా మారి రష్యా నుండి గ్యాస్ చమురు దిగుమతి చేసుకోకుండా ఈరోజు దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపించారు. మోడీ మాత్రం గంటకు పదివేల లీటర్ల ఇంధనం ఖర్చయ్యే విమానంలో పయనిస్తూ ప్రజలను మాత్రం పొదుపు చేయాలనటం ఎంతవరకు సబబు అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో పెరిగిపోతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల నిర్ణయించుటమే తోటకూర సైదయ్య కి ఇచ్చేనిజమైన నివాళి అని అన్నారు. పింఛన్లు మంజూరు కాక నాలుగేళ్లుగా వృద్ధులు వితంతువులు ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త ఆసరా పెన్షన్ లను మంజూరు చేయాలని వెంకట్రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ కొరడా శ్రీనివాస్ అజయ్ కుమార్ శాఖ కార్యదర్శులు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి సత్యవతి బొట్టు ఆదిలక్ష్మి జానకమ్మ సుశీల లంబ రవణ సైదయ్య కుటుంబ సభ్యులు సందీప్ ప్రియా జయసాగర్ శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొని సైదయ్య స్తూపం వద్ద నివాళు లర్పించారు.

## ఖమ్మం జర్నలిస్టుల ఇంటి కల... జూన్ 2తో నెరవేరుతుందా?

**టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు**



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:** ప్రజల హక్కుల కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్టులు నేడు తమ ఇంటి హక్కు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టుల కోసం 23 ఎకరాల 2 కుంటల భూమిని కేటాయించినప్పటికీ, ఇప్పటికీ ఆ ప్రక్రియ అమలులోకి రాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జర్నలిస్టులు నేడు అద్దె ఇళ్లలో జీవిస్తూ తమకోసం కనీస గృహ భద్రత కోసం ఎదురుచూడటం దురదృష్టకరమన్నారు.

ఇటీవల ప్రభుత్వం జూన్ 2లోపు జర్నలిస్టులకు తీపి కబురు అందిస్తామని ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెంచిందని, అయితే ఖమ్మం జర్నలిస్టుల కోసం ఇప్పటికే ఆమోదం పొందిన భూమి అంశంపై మాత్రం స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న అంశాన్ని అమలు చేయకుండా కొత్త హామీలు ఇవ్వడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని మరింత పెంచుతోందన్నారు. ప్రజల ఇళ్ల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులకు తమకోసం మాత్రం న్యాయం జరగకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.

కొన్ని జర్నలిస్టు సంఘాలు హౌసింగ్ సొసైటీ ద్వారా స్థలాలు సాధ్యం కావని చెబుతుండగా, మరికొన్ని సంఘాలు ఏదో ఒక కోటా కింద అయినా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం విచారకర మన్నారు. అక్రిడేషన్ల పేరుతో అసలు పోరాటమైన గృహ హక్కుల అంశాన్ని పక్కనపెట్టి, కార్డుల కోసం జర్నలిస్టులు ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే జర్నలిస్టులు, తమ హక్కు విషయంలో మాత్రం ఎందుకు యాచించాల్సి వస్తోందనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోందన్నారు.

ఖమ్మం జిల్లా పోరాటాల చరిత్ర కలిగిన నేల అని, హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు ఈ జిల్లా సాక్ష్యమైందని గుర్తుచేశారు. ఇప్పుడు జర్నలిస్టుల గృహ హక్కుల అంశం కూడా అదే స్థాయి ఉద్యమంగా మారే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన 23 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు కేటాయించాలని, సంఘాలు వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.

## ఎస్సీ,ఎస్టీలపై దాడుల కేసులను పరిష్కరించాలి...

**సికె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధితులకు పరిహారం ఇవ్వడంలో జాప్యం తగదు

ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ మల్లు రవి.ఎస్సీ ఎస్టీలపై దాడుల కారణంగా నమోదైన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు పరిహారాన్ని అందజేయాలని ఎంపీ మల్లురవి అన్నారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్డ్ కులాల, తెగల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు 239 అట్రాసిటీ కేసులు నమోదు కాగా,51 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రకరకాల కారణాలతో కేసులను పరిష్కరించకపోవడం.బాధితులకు పరిహారాన్ని అందజేయడంలో జాప్యం చేయడం తగదన్నారు. ఈ కేసులకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ప్రత్యేక చొరవతో పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఎంపీ కోరారు.

కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అట్రాసిటీ కేసులు పరిష్కారం అయిన కేసుల్లో ఇప్పటి వరకు బాధితులకు రూ.50.25 లక్షల పరిహారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ మంజూరైనప్పటికీ వివిధ కారణాలతో రూ.40లక్షల పరిహారాన్ని బాధితులకు అందజేసేందుకు పెండింగ్ లో ఉందన్నారు. కమిటీ సభ్యుల సహకారంతో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.

ఈ సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, కమిటీ సభ్యులు కురుమన్న, నర్సింహులు, సురేష్, మల్లికార్జున్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.





## గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ సభ్యుల సమావేశం నిర్వహణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే18,** భద్రాచలంలోని రెడ్ క్రాస్ బిల్డింగ్ లో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ సభ్యుల సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ట్రస్ట్ తదుపరి అధ్యక్షుడి ఎంపికపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో త్వరలోనే కొత్త అధ్యక్షుడి పేరును అధికారికంగా ప్రకటించనున్నట్లు సభ్యులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ట్రస్ట్ కృషి చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు శంకర్ రావు, రంగారావు, సెక్రటరీ రాజారెడ్డి, జాయింట్ సెక్రటరీ డా. గోళ్ళ భూపతి రావు, ట్రెజరర్ పి. దేశప్ప, మెంబర్ కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురంగ్రామంలో ఉపాధి పనులు పరిశీలన చేసిన గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో సోమవారం నాడు ఉపాధి పనులను గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ కూలీలకు అవగాహన కల్పిస్తున్నారు. పనులు పారదర్శకంగా, నాణ్యతతో జరిగేలా చూడాలని, పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు తాగునీరు,టెంట్ వంటి సౌకర్యాలు కల్పించాలని మేటుకు మడిపల్లి రామకృష్ణకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి ఆవుల వెంకమ్మ కి పవిత్ర నివాళులు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తన చల్లని చేతులతో, అపారమైన అనురాగంతో ఒక పెద్ద కుటుంబాన్ని పెంచి పోషించి, అందరికీ ఆదర్శంగా నిలిచిన మాతృమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోదరుడు ఆవుల పరశురామ్ మరియు ఆవుల బాబు గారి మాతృమూర్తి శ్రీమతి ఆవుల వెంకమ్మ  మన మధ్య లేకపోవడం తీరని లోటు.

వెంకమ్మ  దశదిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల ప్రముఖ నాయకత్వం మరియు శ్రేణులు హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

అమ్మ ప్రేమకు మించినది ఈ సృష్టిలో ఏదీ లేదు. క్రమశిక్షణతో, కష్టపడే తత్వంతో ఇంతటి పెద్ద కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దిన ఆ చల్లని మాతృమూర్తి భౌతికంగా మనల్ని విడిచివెళ్లడం అత్యంత బాధాకరం.లి

?ఈ కష్టసమయంలో ఆవుల పరశురామ్ మరియు ఆవుల బాబు వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆ దేవుడు వెంకమ్మ గారి ఆత్మకు సద్గతులు ప్రసాదించాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.

?ఆమె పవిత్ర స్మృతికి శ్రద్ధాంజలి!

కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కార్యదర్శి వెంకటరామారావు, మంకేనా రమేష్, హనుమంతరావు, లచ్చయ్య,పోలూరి ప్రభాకర్, నాగయ్య నారపోగు, మహేష్ కాటమనేని,పుల్లయ్య కేతినేని,గడ్డం శ్రీను,అంబటి వెంకటి,నెల్లూరి శేషగిరి, పార్టీ సానుభూతి పరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై. ఎస్‌బీఐ ఉద్యోగుల ఆందోళన




**వరంగల్ సిటీ సి కె న్యూస్** ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ పిలుపు మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ వలయం ఆధ్వర్యంలో వరంగల్ పరిపాలనా కార్యాలయంలో సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి సిహెచ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఫెడరేషన్ లేవనెత్తిన 16 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సందేశ వాహకుల నియామకాలు, సాయుధ భద్రతా సిబ్బంది భర్తీ, ఎన్‌పీఎస్ ఉద్యోగులకు పెన్షన్ నిధి నిర్వహణ సంస్థ మార్పు అవకాశం, వలయాల మధ్య బదిలీలు, బయటి సంస్థల ద్వారా ఉద్యోగాల నిర్వహణ నిలిపివేత, తగిన సిబ్బంది నియామకం, వైద్య ఖర్చుల తిరిగి చెల్లింపు సౌకర్యాల మెరుగుదల, మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ప్రధాన డిమాండ్లలో ఉన్నాయని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలపై ఎస్‌బీఐ యాజమాన్యం వెంటనే స్పందించి 16 డిమాండ్ల చార్టర్‌ను అమలు చేయాలని, మే 25, 26 తేదీల్లో జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సహాయ ప్రధాన కార్యదర్శులు కె. రాజేందర్ సింగ్, ఎం. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఏ జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించండి

**। తెలంగాణ గంగపుత్ర యువత అధ్యక్షులు అంబటి సుధాకర్**

**:నర్సంపేట  సి కె న్యూస్ :**తెలంగాణ బి సి ఏ హక్కుల పరిరక్షణ సమితి కోశాధికారి,తెలంగాణ గంగపుత్ర యువత అధ్యక్షులు అంబటి సుధాకర్  బి సి ఏ కులాలను, గంగపుత్రులను జాగృతం చేయడంలో భాగంగా నర్సంపేట గంగపుత్ర సంఘానికి హాజరై నర్సంపేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో  మాట్లాడుతూ గంగపుత్ర జాతీయులు మేల్కోవాల్సిన అవసరం ఉందని అనాదిగా మన కులం నిరాదారాణాకు గురవుతున్నదని ఇప్పటికే ముదిరాజులు మన కులాన్ని ఐజాక్ చేశారని చేపలు పట్టుట గంగపుత్రుల కులవృత్తి,తాత ముత్తాతల నుండి చేపలు పట్టుకొని జీవిస్తున్న వాళ్ళము మనమైతే  చెరువులలో మనకు సభ్యత్వం లేకుండా చేశారని, ప్రభుత్వం చేపల చెరువులలో సభ్యత్వాలు చెరువులపై హక్కులు మనకే కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ మధ్యన బీసీఏ కులం లోకి రావడానికి ముదిరాజుల ప్రయత్నిస్తున్నారని, బీసీఏలో ఉన్న 57 కులాల జనాభాతో పోల్చుకుంటే వారి జనాభా సమానంగా ఉంటుందని జనాభా పరంగా వారు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన బీసీఏ లో ఉన్న కులాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. అందుకే బిసి ఏ లో ఉన్న కులాలు మేలుకోవాల్సిన అవసరం ఉందని తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. జనాభా లెక్కల్లో కూడా గంగపుత్ర జాతిని ప్రభుత్వం చూపెట్టలేదని తక్షణమే గంగపుత్రులను  చూపెట్టాలని అన్నారు.విద్య,ఉద్యోగ అవకాశాలలో ఇప్పటికే వెనుకబడి ఉన్నామని ముదిరాజులను బీసీ ఏ లో కలిపితే మన పిల్లలు వెనుకబడి పోతారని తెలిపారు.ఆర్థికంగా ముదిరాజులు బలంగా ఉన్నారని వారిని బీసీ ఏ లో కలపద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, ఎర్రబోయిన  కిషన్, జీజుల  సాగర్, మేదరబోయిన సత్యనారాయణ, అంకాల సుదర్శన్,అంకాల మల్లికార్జున్,పూస యాకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోకుండా రాజకీయాలు చేయటం సిగ్గుచేటు..

**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్(యం) మండల పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డు లో గల వడ్ల కొనుగోలు కేంద్రమును పరిశీలించన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల పక్షాన కొట్లాడిన మాపైన నిందలు వేయటం సిగ్గుచేటు ఆదివారం రోజు లారీలు వస్తాయ అమలి కూలీలకు సెలవు దినం అని అంటున్న మీకు మార్కెట్ యార్డు కి వచ్చే లారీలు కనిపించటం లేదా,అస్సలు అధికార పార్టీ అని గొప్పలు చెప్పుకునే మీరు మన ఆత్మకూర్(యం) పట్టణ కేంద్రంలో ఎంత మంది రైతుల వడ్లు ఉన్నాయి ఎంత మందివి రైతల వడ్లు కాంట అయ్యాయి అనే సోయి అన్న మీకు ఉందా,మార్కెట్ ప్రారంభించి 40 రోజులు దాటినా ఇప్పటికి 130 మంది రైతులకు 30 పైన రైతులవి 24 లారీల లోడ్ అయిపోయింది అంటే మీ ప్రభుత్వం యొక్క పని తీరు అర్థం అవుతుంది. ఆదివారం అమలి కూలీల సెలవు అని కూడా తెలియదా సర్పంచ్ కి అని విమర్శ చేసిన మీకు బయట వేరే మిల్లల నుండి బీహార్ అమలిలతో మన మార్కెట్ యార్డుకి వడ్లు లోడ్ చేసిన లారీలు ఎన్ని వచ్చాయో మీకు తెలుసా,ఎమ్మెల్యే కి చెప్పి కొనుగోలు వేగవంతం చేసి చూపించండి అంతేకానీ చిల్లర రాజకీయ విమర్శలు చేస్తూ నవ్వుల పాలు కాకండి,రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే



రైతులను కలిసి మనోధైర్యం నింపండి అంతేకాని అవగహన లేని విమర్శలు చేసి అపహాస్యం కాకండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దీ=హా మండలపార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాధ్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిక నరేష్ ,రైతులు ఎలాగందుల మల్లయ్య, గుండెబోయిన సత్తయ్య,నాతి రాజు, మజ్జిక రాంబాబు, నాయకులు లోడి వెంకటయ్య గడ్డం సతీష్,గట్టు విశాల్, ఎండీ అహ్మద్,పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు

## పాడేరులో అత్యంత వైభవంగా శ్రీమోదకొండమ్మ జాతర.





**పాడేరు/అల్లూరి జిల్లా మే18 సి కె న్యూస్** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ రాష్ట్ర జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగు తుంది.ఆదివారం ఉదయం నుంచి మోద కొండమ్మ ఆలయంలో పూజలు మొదల య్యాయి. ఆలయం నుంచి అమ్మవారి ప్రతిమ మూర్తి కలసాలు పాదాలు పెద్ద ఎత్తున ఊరేగిస్తూ శతకం పట్టు వద్దకు చేర్చారు. సోమవారం రెండో రోజు కూడా అమ్మవారి పూజా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిం చారు. అమ్మవారి ఊరేగింపులో కలెక్టర్ నిశాంతి జెసి తిరుమణి శ్రీ పూజిత ఐటీడీఏ పీవో భరత్ ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మోదకొండమ్మ (రాష్ట్ర) జాతరను అత్యంత వైభవంగా నిర్వహి స్తుంది.అమ్మవారికి పట్టు వస్త్రాలను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు విడుదల చేయడంతో జాతర శోభాయ మానంగా సోబిల్లుతుంది.ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజులు జరిగే ఈ జాతరకు గిరిజనులే కాకుండా ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. మోదకొండమ్మ జాతర మహోత్సవంలో విద్యుత్ కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐటీడీఏ కార్యాలయం ఎస్పీ ఆఫీసు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు మోదకొండమ్మ ఆలయం నుంచి తలారి సింగి వరకు మిరమిడ్లు గొలుపే విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. అలాగే అశేషంగా తరలివచ్చే భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.భక్తులకు అసౌకర్యాలు తలత్తకుండా అధికార్లు ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా ఎస్పీ బర్గర్ పకడ్బందీ చర్యలు చేపట్టారు.జిల్లా కేంద్రం కావడంతో జాతరకు తరలివచ్చే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సురక్షితంగా ఉండేలా భారీ బందోబస్తు నెలకొల్పారు.అందుబాటులో చలి వేంద్రాలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది.విశాఖ అనకాపల్లి నర్సీపట్నం ఆర్టీసీ డిపోల నుంచి కూడా ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు.మోదకొండమ్మ జాతర నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రానికి నాలుగు వైపులా వచ్చే వాహనాలను ఊరి బయటే ఆపేసే ఏర్పాటు చేశారు. పొలిమేరలో వాహనాలు నిలిపి వేయ డంతో ఊర్లోకి రావడానికి ఇబ్బందులు తప్పడం లేదు.







## సంపాదకీయం

# ఆ ఇజమే.. టూరిజం!

భారతదేశ చరిత్రలో ఆర్థిక విప్లవాలు ఎప్పుడూ హఠాత్తుగా రాలేదు. అవి నిశ్శబ్దంగా, క్రమంగా, పటిష్ఠమైన పునాదుల మీద నిర్మితమవుతాయి. 1991లో ఆర్థిక సంస్కరణలు దేశాన్ని మార్చేశాయి. 2000ల తర్వాత సాఫ్ట్‌వేర్ పరిశ్రమ యువతకు కొత్త ప్రపంచాన్ని అందించింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మరో విప్లవం వేళ్లూనుకుంటోంది. ఆ ఇజమే –టూరిజం! "అన్ని ఇజాలు పక్కకుపోయి.. చివరకు టూరిజమే మిగులుతుంది" అన్న సీఎం చంద్రబాబు మాట రాజకీయ నినాదం కాదు, దూరదృష్టి పాలకుడి ఆర్థిక తత్వం! 2024లో భారత పర్యాటక రంగం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 231.6 బిలియన్ డాలర్లు సమకూర్చింది. ప్రస్తుతం అష్టమస్థానంలో ఉన్న భారత్ 2030 నాటికి నాలుగో స్థానానికి చేరాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ జాతీయ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ తన వాటాను పెంచుకోవడానికి సిద్ధంగా ఉంది. రూ.30,000 కోట్ల పెట్టుబడులు, 117 ఎంఓయూలు, 1,22,637 మందికి ఉపాధి హామీ –వీటిని గణాంకాలుగా చూడకూడదు. కూటమిని గద్దెనెక్కించిన రాష్ట్రం తన నిద్రను వదిలి పరిగెడుతున్న సంకేతంగా చూడాలి.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమంటే హోటళ్లు కట్టడం, రోడ్లు వేయడం కాదు –ఒక సమగ్ర జీవన విధానాన్ని నిర్మించడం. ఆంధ్రప్రదేశ్ అర్థం చేసుకున్న సత్యమిదే. టూరిజం పాలసీ 2024–29తో ఐదేళ్ల స్పష్టమైన రోడ్ మ్యాప్ నిర్దేశించింది. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించింది. క్యాపిటల్ సబ్సిడీలు, ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్, స్టాంప్ డ్యూటీ మినహాయింపువంటి ఆకర్షణీయ రాయితీలు ఇన్వెస్టర్లను ఊరిస్తున్నాయి. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ –2025 ద్వారా పారదర్శక భూకేటాయింపులు జరిగాయి. ఇది మరే రాష్ట్రం చేయని సాహసం. 2025–26 కాలంలో దేశవ్యాప్తంగా నిర్మించబోయే 11,272 హోటల్ గదుల్లో మూడోవంతు ఏపీలోనే వస్తాయని అంచనా. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై పరిశ్రమకు ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చెబుతోంది. తాజ్, మారియట్, హిల్టన్, హయత్‌వంటి 14 అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు రాష్ట్రంవైపు చూస్తున్నాయంటే.. అది కేవలం వ్యాపార నిర్ణయం కాదు, నమ్మకం! విదేశీ కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చేది పాలన స్థిరత్వం, భవిష్యత్తుపై నమ్మకం ఉన్నప్పుడే. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, ఢిల్లీవంటి నగరాల్లో నిర్వహించిన ఇన్వెస్టర్ మీట్లకు, సీఐఐ సదస్సులకు అద్భుతమైన స్పందన వచ్చింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనుకూల సమయమిదేనని ఇన్వెస్టర్లూ భావిస్తున్నారు. ఆ నమ్మకమే రూ.30,000 కోట్ల పెట్టుబడులుగా రూపాంతరం చెందింది. విశాఖ, అరకు, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి.. ఇలా 7 యాంకర్ హబ్‌లతో 25కు పైగా పర్యాటక సర్క్యూట్లు నిర్మితమవుతున్నాయి. క్రూయిజ్ పర్యాటకంనుంచి హెలీ టూరిజం వరకు, హౌస్‌బోట్లనుంచి కారవాన్ వరకూ.. ఏపీ ఒక్కో అనుభవాన్ని పర్యాటకుల చేతుల్లో పెడుతోంది. సూర్యలంకలో హౌస్‌బోట్లు, వాటర్ స్పోర్ట్స్ నడుస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో భవానీ ఐలాండ్, సరస్వతీ ఘాట్, పుష్కర్ ఘాట్, గండికోటలోనూ ఇవి విస్తరించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రాంతాల్లో 30 రకాల వినూత్న కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. త్వరలో మరో 21 ప్రాంతాల్లో 100కు పైగా కొత్త అంశాలు రానున్నాయి. ఇది కేవలం సేవల విస్తరణ కాదు –అనుభవాల సృష్టి. భవిష్యత్తులో పర్యాటకుడు గమ్యాన్ని బట్టి కాదు, అనుభవాన్ని బట్టి ప్రయాణాన్ని ఎంచుకుంటాడు. ఆధ్యాత్మిక పర్యాటకం, సాహస పర్యాటకం, ఎకో–టూరిజం.. ఇవే రాబోయే కాలపు ట్రెండ్లు. ఆ మార్పుకు ఏపీ సిద్ధమైంది. కొండపల్లి బొమ్మలు, లేపాక్షి వారసత్వం గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌లపై మెరిసినప్పుడు, రాపిడో డ్రైవర్లు పర్యాటక గైడ్లుగా రూపాంతరం చెందినప్పుడు, 1,855 హోమ్‌స్టేలు జాతీయ పోర్టల్‌లో నమోదైనప్పుడు –అది సాంకేతికత మరియు సంప్రదాయం కలిసి నడుస్తున్న శుభసంకేతం. 90 లక్షలమంది నెటిజన్లకు ఏపీ అందాలు చేరడం చిన్న విషయం కాదు. సోషల్ మీడియా నేటితరానికి పర్యాటక నిర్ణయాలు తీసుకునే అతిపెద్ద వేదిక. ఆ వేదికపై ఏపీ తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటోంది. ఉత్సవాలు, పండుగలను పర్యాటక అభివృద్ధికి సాధనంగా మార్చడంలో ఏపీ ముందంజలో ఉంది. జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి స్టేట్ ఫెస్టివల్ హోదా ఇవ్వడం, యోగాంధ్ర సహా 10 ప్రధాన ఉత్సవాల్లో 15 లక్షలమంది పాల్గొనడం –పర్యాటక శోభకు సంస్కృతి ఎంత శక్తివంతమైన సాధనమో నిరూపిస్తున్నాయి.

ఏపీ పర్యాటక భవిష్యత్తు ఒక్క కోణంలో చూస్తే అర్థం కాదు. బహుముఖంగా విస్తరిస్తున్న మహా వ్యూహమది. 50,000 క్లాసిఫైడ్ గదులు, 10,000 హోమ్‌స్టేలు, 5 లక్షల ఉద్యోగాల సృష్టి –ఈ లక్ష్యాలు కాగితంపై ఉన్నప్పుడు కలలుగా కనిపించవచ్చు. కానీ రెండేళ్లలో వేసిన అడుగులు చూస్తే, ఇవి అందుకోగలిగే లక్ష్యాలేనని నమ్మకం కలుగుతుంది. తక్షణ కాలంలో 1.22 లక్షల ఉద్యోగాల కల్పనతోపాటు వచ్చే ఐదేళ్లలో మొత్తం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్నది రాష్ట్ర లక్ష్యం. హోటల్ మేనేజ్‌మెంట్, గైడ్ సర్వీసెస్, ట్రావెల్ టెక్, హ్యాండీక్రాఫ్ట్స్ –ఇలా అనేక రంగాల్లో యువతకు ఉపాధి తెరుచుకోనుంది. నీతి ఆయోగ్ గుర్తింపు, గ్లోబల్ ట్రావెల్ మార్కెట్–2026 అవార్డు –ఇవి బయటి ప్రపంచం ఏపీ పర్యాటకాన్ని ఎంత సీరియస్‌గా తీసుకుంటోందో చెప్పే నిదర్శనాలు. విదేశీ పర్యాటకుల రాకలో 126.87 శాతం వృద్ధి నమోదవడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. భారత్ 2030నాటికి పర్యాటక రంగాన్ని జీడీపీలో 9 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో ఉంది. ఆధ్యాత్మిక పర్యాటకం, వెల్నెస్ టూరిజం, ఎకో–టూరిజం –ఇవే రాబోయే దశాబ్దపు ముఖ్య ట్రెండ్లు. ఈ మూడింటిలోనూ ఏపీకి అపూర్వమైన సంపద ఉంది. తిరుమల భక్తి, అరకు ప్రకృతి, గండికోట చరిత్ర, విశాఖ సముద్రం.. ఇవి కేవలం పర్యాటక ప్రాంతాలు కావు, జీవితకాల అనుభవాలు. 2023లో రూ.329 బిలియన్లు విలువైన భారత నిలకడైన పర్యాటక మార్కెట్ 2030నాటికి రూ.2.24 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా. ఆ వృద్ధిలో ఏపీ వాటా నిర్ణయాత్మకంగా ఉండాలంటే ఇప్పుడు వేసే అడుగులు కీలకం. "సరికొత్త ఆలోచనలతో రండి, పెట్టుబడులు పెట్టండి" అని మంత్రి కందుల దుర్గేష్ చేసే పిలుపు ఒక హామీతో కూడిన ఆహ్వానం. ఆ హామీ వెనుక రెండేళ్ల నిరూపితమైన చర్యలున్నాయి. టూరిజమే తరువాతి విప్లవమని చంద్రబాబు చెప్పారు. ఏపీ అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉంది!!




# 'అందరికీ నచ్చడం' వేరు.. 'సరైనది చేయడం' వేరు!

జీవితంలో ప్రతి మలుపులో మనం ఒక ఎంపిక చేసుకుంటాం. ఆ ఎంపిక చేసేటప్పుడు మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటి? "ఇది సరైనదేనా?" అని అడుగుతామా.. లేదా "ఇతరులకు నచ్చుతుందా?" అని ఆలోచిస్తామా? ఈ రెండు ప్రశ్నల మధ్య ఉన్న తేడానే మన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తుంది. ఈ సత్యాన్ని శతాబ్దం క్రితమే గుర్తించారు ప్రపంచ ప్రఖ్యాత రచయిత ఫ్రాంజ్ కాఫ్కా. "ఆమోదయోగ్యమైన దానికంటే.. ఏది సరైనదో దానితోనే నీ ప్రయాణాన్ని మొదలుపెట్టు" అని ఆయన చేసిన పిలుపు నేటికీ అంతరాత్మను తట్టి లేపుతోంది. సమాజం మెచ్చుకోలు కోసం పరుగులు పెట్టే మనిషికి ఈ మాటలు అద్దంలా పనిచేస్తాయి.

అందరికీ నచ్చడం అంటే...

రోజువారీ జీవితంలో మనం అడుగడుగునా రాజీ పడుతూనే ఉంటాం. ఆఫీసులో తప్పు జరుగుతున్నా నోరు తెరవం.. పై అధికారి మెచ్చుకోలు కోసం నిజం దాస్తాం.. స్నేహితుడు చేస్తున్నది తప్పే అయినా చూసీచూడనట్లు ఉంటాం. ఇవన్నీ ఒకే తాటిపై ఉన్న ముత్యాలు --- అవన్నీ 'ఆమోదయోగ్యత' అనే దారంలో కట్టబడినవే. తాత్కాలికంగా గొడవలు తప్పవచ్చు, ప్రశంసలు దక్కవచ్చు. కానీ ఆ మార్గం అంతరాత్మను తృప్తిపరచదు. లోపల ఎక్కడో ఒక నిశ్శబ్ద అశాంతి మిగిలిపోతుంది.

అసలైన పరీక్ష ఎప్పుడంటే...

ఒత్తిడి వచ్చినప్పుడే వ్యక్తిత్వం నిజస్వరూపం చూపిస్తుంది. బంగారాన్ని మూసలో పోసినప్పుడే తెలుస్తుంది అది అసలైనదో కాదో అని. అలాగే మనిషి ధర్మసంకటంలో పడినప్పుడే తెలుస్తుంది అతనిలో విలువలు నిజంగా ఉన్నాయో లేదో అని. నిర్ణయం తీసుకోవడం కష్టంగా అనిపించే సరిగ్గా ఆ క్షణంలోనే మన నిజమైన స్వభావం బయటపడుతుంది. సత్యం వైపు నిలబడటం ఎప్పుడూ కష్టమైన పని. కానీ ఆ కష్టాన్ని స్వీకరించిన వారికే దీర్ఘకాలిక గౌరవం దక్కుతుంది.

డిజిటల్ యుగంలో కాఫ్కా సందేశం

'లైకులు', 'వ్యూస్' కోసం విలువలను తాకట్టు పెట్టే కాలంలో జీవిస్తున్నాం నేడు. ఇతరుల మెప్పు కోసం పాకులాడుతూ అసలైన 'మనం' ఎక్కడో మిగిలిపోతున్నాం. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి చిన్న విషయంలోనూ ఆమోదం కోసం అర్రులు చాచడం ఇప్పుడు సహజమైపోయింది. ఈ నేపథ్యంలో నిజమైన నాయకుడు మెజారిటీ ఏమనుకుంటోందని కాదు ఆలోచించేది, ఏది సరైనదో అదే చేస్తాడు. ఏ పని చేయబోయినా ఒక్కసారి ఆగి "ఇది నా మనసాక్షికి నచ్చుతుందా?" అని అడుగుతే, లోకం చెప్పే 'సులభమైన దారి' కాదు, మనం నమ్మిన 'సరైన దారి' కనిపిస్తుంది. అదే మనపై మనకు గౌరవాన్ని, సమాజంలో నమ్మకాన్ని సంపాదించి పెడుతుంది.

ఎవరీ కాఫ్కా?

1883లో ప్రేగ్‌లో జన్మించిన ఫ్రాంజ్ కాఫ్కా 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన రచయితల్లో ఒకరు. 'ది మెటమార్ఫోసిస్', 'ది ట్రయల్' వంటి కాలజయీ రచనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అధికార యంత్రాంగంలో అన్యాయం, మానవ ఒంటరితనం, మనసు సంఘర్షణ --- ఇవే ఆయన కలం ఆయుధాలు. సమాజపు నిర్మొహమాటమైన నిజాలను ఆయన అక్షరాల్లో బంధించిన తీరు ఆయనను అజరామరుడిని చేసింది. 1924లో కన్నుమూసినా, ఆయన వెలిగించిన ఆలోచనల వెలుతురు నేటికీ ఆరిపోలేదు.

# అగ్ని-5.. అజేయమైన భారత్

యుద్ధభూమి మారిపోయింది. శత్రువు ఎక్కడున్నాడో కనుక్కుని.. అంచనాకు అందని వేగంతో చిత్తు చేయగల సామర్థ్యమే నేటి రక్షణ వ్యూహానికి వెన్నెముక. ఒకప్పుడు యుద్ధమంటే మైదానంలో రెండు సేనలు తలపడటం. ఇప్పుడు అది వేలాది కిలోమీటర్ల దూరంనుంచే ప్రారంభమవుతోంది. రాకెట్లు, డ్రోన్లు, క్షిపణులు ఇవే నేటి రణరంగంలో నిర్ణయాత్మక ఆయుధాలు. శత్రు సైన్యాలకు ఆయుధాలు, ఆహారం రవాణా చేసే మార్గాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంధన కేంద్రాలు, వైమానిక స్థావరాలు, కమాండ్ సెంటర్లు.. ఇవన్నీ నేడు క్షిపణుల గురితెరపైకి వస్తున్నాయి. ప్రత్యర్థుల దెబ్బను కాచుకుని శీఘ్రంగా ఎదురుదాడి చేయగలగడం, తాను శత్రువుకు చిక్కకుండా అధునాతన సాంకేతిక నైపుణ్యంతో అవతలి వారిని దెబ్బతీయడం.. ఇవే నేటి సైనిక వ్యూహాల మూలసూత్రాలు. ఈ నేపథ్యంలో 'మిషన్ దివ్యాస్త్ర' పేరిట భారత్ సంధించిన విజయం –ప్రపంచానికి శక్తిమంతమైన సందేశం.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో విజయవంతంగా పరీక్షించిన అగ్ని–5 బాలిస్టిక్ క్షిపణి, భారత వ్యూహాత్మక ఆయుధ కార్యక్రమంలో చారిత్రక మైలురాయి. ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంనుంచి 2024 మార్చి 11న తొలి పరీక్ష జరిగింది. తర్వాత హిందూ మహాసముద్రంలోని పలు లక్ష్యాలపై తాజాగా జరిపిన పరీక్ష కూడా విజయవంతమైంది. ఈ రెండు పరీక్షలు అగ్ని–5 యొక్క ఎంఐఆర్వీ సామర్థ్యాన్నీ, విశ్వసనీయతనూ నిరూపించాయి. దీని ప్రత్యేకత –ఒకే క్షిపణి ద్వారా బహుళ అణ్వాయుధ వార్‌హెడ్స్ ప్రయోగించగలిగే సాంకేతికత! ఒకే క్షిపణినుంచి విడిపడిన ప్రతి వార్‌హెడ్ స్వతంత్రంగా వేర్వేరు లక్ష్యాలను ఛేదించగలగడం. వందల కిలోమీటర్ల దూరంలోని బహుళ శత్రు స్థావరాలను ఒకేసారి దెబ్బతీయడం. అంతే కాదు.. ఒకే లక్ష్యంపై అనేక బాంబులను ఏకకాలంలో ప్రయోగించడం కూడా సాధ్యమే. ఈ సాంకేతికత ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌వంటి అతికొద్ది దేశాలకు మాత్రమే సొంతం. ఇప్పుడు భారత్ కూడా ఆ ప్రత్యేక జాబితాలో చేరింది.

అగ్ని–5కి మరో ప్రత్యేకత.. నకిలీ వార్‌హెడ్లను ప్రయోగించి శత్రువు మోహరించిన క్షిపణి రక్షణ వ్యవస్థలను గందరగోళానికి గురిచేయడం. శత్రువు తన నిరోధక వ్యవస్థలను ఏ వార్‌హెడ్‌పై లక్ష్యం పెట్టాలో అర్థంకాని స్థితికి నెట్టివేయడమే దీని వ్యూహం. స్వదేశీ ఏవియానిక్స్, అధిక కచ్చితత్వం కలిగిన సెన్సర్లతో రూపొందిన ఈ క్షిపణి శత్రు స్థావరాలపై గురి తప్పకుండా విరుచుకుపడగలుగుతుంది.

అగ్ని–5 ఐదు వేల కిలోమీటర్లకు ఆవల ఉన్న శత్రు లక్ష్యాలను కూడా ఛేదించగలిగే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. ఇది నేలనుంచి నింగికి దూసుకుపోయి, అక్కడినుంచి మళ్లీ భూవాతావరణంలోకి ప్రవేశించి లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యం కలిగి ఉంది. చైనా, పాకిస్థాన్ సహా ఆసియా ఖండమంతా దీని పరిధిలోకి వస్తుంది. ఆఫ్రికా, యూరప్‌లోని కొన్ని ప్రాంతాలు కూడా దీని చేరువులోకి వస్తాయి.

ఇది రక్షణపరంగా ఎంతో కీలకమైన విషయం. ఈ క్షిపణి పరిధిలోని ఏ ప్రాంతంలోనైనా శత్రువు తలదాచుకున్నా భారత్ చేరుకోగలదు. ఇది సురక్షితమైన స్థలం ఉండదనే హెచ్చరిక. శత్రువు ఎంత దూరంలోవున్నా, ఎంత బలమైన రక్షణ కవచాన్ని అమర్చుకున్నా, అగ్ని–5 అందుకోగలదు. ఈ సామర్థ్యం




భారతదేశ రక్షణ వ్యూహానికి అభేద్యమైన కవచాన్ని అందిస్తోంది.

అగ్ని–5 సామర్థ్యం రాత్రికి రాత్రి సాధ్యమైనది కాదు. దాని వేర్లు 1983లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలో ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఉన్నాయి. ధనిక దేశాలు భారతదేశానికి అధునాతన క్షిపణి, ఏరోస్పేస్ సాంకేతికతలను నిరాకరించిన సమయంలో, స్వదేశంలోనే సమగ్ర క్షిపణి వ్యవస్థలను నిర్మించాలన్న దీక్ష ఆ కార్యక్రమానికి మూలస్తంభం. ఆ పట్టుదల ఫలితంగా పృథ్వీ, ఆకాశ్, త్రిశూల్, నాగ్‌వంటి కీలక క్షిపణి రకాలు తయారయ్యాయి. అగ్ని సిరీస్ అభివృద్ధి కూడా ఆ స్ఫూర్తితోనే సాగింది. పాకిస్థాన్ లక్ష్యంగా స్వల్ప దూరాలను ఛేదించడానికి అగ్ని–1 రూపొందింది. అగ్ని–2, అగ్ని–3 సుదూర శత్రు లక్ష్యాలపై విరుచుకుపడే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అగ్ని–4 కచ్చితత్వం, చలనశీలతలో ముందడుగు వేసింది. ఇప్పుడు అగ్ని–5 ఎంఐఆర్వీ సాంకేతికతను సాధించడం ద్వారా ఆ పరిణామ ప్రయాణం తన అత్యున్నత శిఖరాన్ని అందుకుంది. స్వల్పదూర అగ్ని–1నుంచి ఖండాంతర సామర్థ్యం కలిగిన అగ్ని–5 వరకు –ఇది దశాబ్దాల నిబద్ధత, శాస్త్రీయ దీక్ష, స్వదేశీ సాంకేతిక శక్తి ఫలితం. ప్రపంచం అడ్డుకున్నప్పుడు సొంత దారి వెతుక్కున్న దేశం ఎంత ఎత్తుకు ఎదగగలదో అగ్ని–5 నిరూపిస్తోంది.

చైనా–పాకిస్థాన్ సవాళ్లకు దీటైన సమాధానం

అగ్ని–5 అవసరం ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలంటే చుట్టూ ఉన్న భద్రతా వాతావరణాన్ని చూడాలి. చైనా అనేక అధునాతన క్షిపణులను సమకూర్చుకోవడంతో పాటు, ప్రత్యర్థులు ప్రయోగించే క్షిపణులను అడ్డగించే సత్తాను సాధించింది. శత్రు దాడిని తట్టుకుని మరీ ఎదురుదాడి చేయగల అణ్వస్త్ర దళాలను కూడా తయారు చేసుకుంది. పాకిస్థాన్ కూడా చైనా సాయంతో భారత్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేయగల క్షిపణులను సిద్ధం చేసుకుంటోంది. ఈ రెండు వైపులనుంచి పెరుగుతున్న ఒత్తిడిని దీటుగా ఎదుర్కోవడానికి అగ్ని–5 దివ్యాస్త్రంగా నిలుస్తోంది.

తనకుతానుగా ఏ దేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించకూడదనే 'నో ఫస్ట్ యూజ్' విధానాన్ని భారత్ పాటిస్తోంది. కానీ తనపై ఎవరైనా అణుదాడి చేస్తే మాత్రం భీకరంగా విరుచుకుపడటానికి అగ్ని–5ని సిద్ధం చేసుకుంది. తనపై దాడి చేసి ఎవరూ తప్పించుకోలేరనీ, శత్రువును చావుదెబ్బ తీసే సత్తా తనకుందని భారత్ చేస్తున్న హెచ్చరికే అగ్ని. ఇది కేవలం సైనిక శక్తిని చాటడమే కాదు. రాజకీయంగా కూడా శక్తివంతమైన సందేశాన్ని పంపుతోంది.

భవిష్యత్తు దిశగా.. అగ్ని–6 వైపు అడుగులు

'మిషన్ దివ్యాస్త్ర' భారతదేశ వ్యూహాత్మక క్షిపణి అభివృద్ధిలో చివరిది కాదు. అగ్ని–6ను కూడా రూపొందిస్తున్నారనే అంచనాలు వినవస్తున్నా, ప్రభుత్వం వాటిని ఇంకా నిర్ధారించలేదు. అగ్ని–6కు మరింత సుదూర పరిధి, మరింత శక్తిమంతమైన ఎంఐఆర్వీ ఏర్పాట్లు, జలాంతర్గామి నుంచి ప్రయోగించే సామర్థ్యం ఉంటాయని భావిస్తున్నారు. అది సాకారమైతే భారత్ అణ్వాయుధ త్రిభుజం –భూమి, ఆకాశం, సముద్రం నుంచి ప్రయోగించే సామర్థ్యం పూర్తిగా సిద్ధమవుతుంది.

భారతదేశ వ్యూహాత్మక సంస్కృతి మొదటి నుంచీ ఆయుధ పోటీ కంటే సంయమనం, పరిమిత సామర్థ్య అభివృద్ధికే ప్రాధాన్యమిస్తూ వస్తోంది. అయితే మారుతున్న ప్రాంతీయ భద్రతా పరిస్థితుల దృష్ట్యా మరింత అధునాతన నిరోధక వ్యవస్థలు అనివార్యమవుతున్నాయి. శత్రువుపై వేగంగా ప్రతిదాడి చేయగల సత్తాను సాధించడం ఇప్పుడు ఐచ్ఛికం కాదు, అనివార్యం. 'మిషన్ దివ్యాస్త్ర' ఆ సామర్థ్యాన్ని భారత్‌కు అందించింది. అగ్ని–5 ప్రయోగమంటే కేవలం ఒక క్షిపణి నింగిలోకి దూసుకుపోవడం కాదు.. అది భారత్ యొక్క వ్యూహాత్మక సంకల్పానికి, సాంకేతిక స్వావలంబనకు, భవిష్యత్తు భద్రతా దృక్పథానికి సజీవమైన నిదర్శనం. అగ్ని మండుతూనే ఉంటుంది.. భారత్ వెనుకడుగు వేయదు!



"బాగున్నావా?" అని అడిగితే సరిపోదు. "బాగోలేనప్పుడు పక్కన ఉన్నావా?" అనేదే అసలు విషయం. మాటలు చవకైపోయాయి.. కానీ ఆ ఒక్క అడుగు ముందుకేసి అడిగే మనిషి ఈ-కాలంలో అరుదే. అలాంటప్పుడే.. అలాంటి మనిషి మనం కావాలి.

శరీరం ఒక అద్భుతమైన యంత్రం. కానీ దాన్ని నిర్లక్ష్యంగా నడిపిస్తే.. రిపేర్ చేయడం కష్టం.. ఖరీదు కూడా. డబ్బు పోతే తిరిగి సంపాదించొచ్చు. ఆరోగ్యం పోతే మరమ్మతూ కష్టమే, డబ్బు పెట్టడమూ కష్టమే. నీ శరీరం నీకు చేస్తున్న హెచ్చరికలు వినటం మొదలుపెట్టు.. అది గట్టిగా అరవకముందే!

-మహాదేవ

వింతల్లో వింతలు

# వెర్రి సాహసం



అరెస్టయినా పర్వాలేదు.. ప్రాణాపాయమైనా సరే –సహారా ఎడారి మధ్యగా దూసుకుపోయే 'ఐరన్ ఓర్ ట్రైన్' ఎక్కాలన్న కోరిక ప్రపంచవ్యాప్తంగా సాహసప్రియులను పిచ్చిగా ఆకర్షిస్తోంది. 1963నుంచి మౌరిటానియా రైల్వే పశ్చిమ ఆఫ్రికా మధ్యభాగం నుంచి అట్లాంటిక్ మహాసముద్రం వరకు 700 కిలోమీటర్లకు పైగా ఇనుప ఖనిజాన్ని రవాణా చేస్తోంది. ఇవే 'డెజర్ట్ ఎక్స్‌ప్రెస్'గా పేరు పొందిన ఐరన్ ఓర్ ట్రైన్లు. బహిరంగ బోగీల్లో ఇనుప ఖనిజంతో నిండిన ఈ రైళ్లపై 17 గంటలకు పైగా ప్రయాణించడమే ఈ సాహసం. ముఖాలు కప్పుకుని, ఎడారి మధ్య కూర్చున్న సాహసికులు 'డూన్' సినిమా పాత్రల్లా కనిపించడంతో ట్రెండ్ మరింత పెరిగింది. ప్రమాదాన్ని గుర్తించిన మౌరిటానియా అధికారులు 2024లో ఈ రైలు ఎక్కడాన్ని నిషేధించారు. కానీ నిషేధం దీన్ని మరింత ఆకర్షణీయంగా మార్చింది. నేటికీ పోలీసుల కళ్లు గప్పి, స్థానికుల సాయంతో రైలు ఎక్కేందుకు పర్యాటకులు డబ్బులు సైతం చెల్లిస్తున్నారు. దారిలో దొంగలు రైలెక్కి వ్యక్తికి వంద డాలర్ల వరకు దోచుకుంటున్నా సాహసప్రియులు ఆగడం లేదు.

# బాలయ్య ప్రయోగాత్మక మేకోవర్



నందమూరి బాలకృష్ణ -దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్టులో బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తి పెంచుతోంది. సినీవర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్టు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్టు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తోపాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## అందుకు కారణం..
# లైఫ్‌స్టయిలే



హీరోయిన్లు ఎందుకు ఎక్కువగా సీరియస్ రిలేషన్‌షిప్‌లలో కనిపించరనే ప్రశ్నకు స్టార్ నటి కాజల్ అగర్వాల్ ఆసక్తికర సమాధానమిచ్చారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, సినీ నటీమణుల జీవనశైలి కారణంగానే అలాంటి పరిస్థితులు ఎదురవుతాయని తెలిపారు. హీరోయిన్లు తమకు క్రష్‌లు ఉన్నాయని చెబుతుంటారు. అయితే సీరియస్ రిలేషన్‌షిప్‌లో లేమని లేదా బాయ్‌ఫ్రెండ్ లేరని చెప్పడం గురించి యాంకర్ ప్రశ్నించగా, కాజల్ స్పందిస్తూ అది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. అయితే ఒక హీరోయిన్‌గా ఆ పరిస్థితిని తాను బాగా అర్థం చేసుకోగలనని చెప్పిన ఆమె, "సీరియస్ రిలేషన్‌షిప్‌లో ఉండకపోవడానికి ప్రధాన కారణం సమయం లేకపోవడమే. షూటింగ్‌లు, ప్రయాణాలు, ప్రమోషన్లు ఇలా నిరంతరం బిజీ షెడ్యూల్ మధ్య వ్యక్తిగత బంధాలకు సమయం కేటాయించడం చాలా కష్టం' అన్నారు. తన వ్యక్తిగత జీవితంలో ఉన్న క్రష్‌ల గురించి కూడా కాజల్ సరదాగా స్పందించారు. "ఎదుగుతున్న వయసులో క్రష్‌లు ఉండటం సహజం. నాకు కూడా కాలేజీ రోజుల్లో క్రష్‌లు ఉండేవి. ఆసక్తికర విషయం ఏమిటంటే వారు ఇప్పటికీ నా మంచి స్నేహితులుగానే ఉన్నారు" అని నవ్వుతూ చెప్పారు. కాజల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీరంగంలో ఉన్న గ్లామర్ వెనుక నటీనటులు ఎదుర్కొనే ఒత్తిడి, సమయాభావం, వ్యక్తిగత జీవితానికి దూరమయ్యే పరిస్థితులను ఆమె మాటలు ప్రతిబింబిస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దశాబ్దానికి పైగా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లో నటించిన ఆమె, 2020లో వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకున్నారు.

# ఆ ప్రచారంలో వాస్తవం లేదు



నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌పై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో సాగుతున్న ప్రచారంపై శ్రీలీల తల్లి స్వర్ణలత స్పందించారు. ప్రచారంలో ఉన్న కథనాల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. స్వర్ణలత మాట్లాడుతూ.. "ఇలాంటి కథనాలు ఎలా పుట్టుకొస్తాయో అర్థం కావడం లేదు. జరుగుతున్న ప్రచారంలో అణువంత కూడా వాస్తవం లేదు. ప్రస్తుతం శ్రీలీల సినీ కెరీర్, చదువులపై దృష్టి పెడుతోంది. సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉన్నా, సమయం దొరికినప్పుడల్లా వైద్య విద్యకు సంబంధించిన చదువులపై దృష్టి పెడుతోంది. ముఖ్యంగా నీట్-పీజీ పరీక్ష కోసం ప్రత్యేకంగా సన్నద్ధమవుతోంది. వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి.. మరో ఐదారేళ్ల సమయం ఉంది అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన సంఘటనల గురించీ వివరణ ఇచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల, తిలక్ వర్మ కలిసి తిరుమల దర్శనం చేసుకున్నారని, అలాగే వాంఖడే స్టేడియంలో జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలీల కనిపించడంవంటి అంశాలను ఆధారంగా తీసుకుని ఊహాగానాలు సృష్టించారని పేర్కొన్నారు. అయితే ఇవన్నీ యాదృచ్ఛిక సంఘటనలేనని, వాటికి ఇతర అర్థాలు వెతకవద్దని సూచించారు. ఇదే తరహాలో గతంలో కూడా శ్రీలీల వ్యక్తిగత జీవితంపై పలు కథనాలు వచ్చిన విషయాన్ని స్వర్ణలత గుర్తుచేశారు. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో రిలేషన్‌లో ఉన్నారన్న వార్తలనూ అప్పట్లో ఖండించినట్లు చెప్పారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, తాను గైనకాలజిస్టులమని, వృత్తిపరమైన పరిచయాన్ని తప్పుగా అర్థం చేసుకుని మీడియాలో అనవసరమైన రిలేషన్‌షిప్ సృష్టించారన్నారు.

## పాప్ స్టార్!




# అది లేకుండా ఉండలేకపోతున్నా



తొలినాళ్లలో కాస్తంత బొద్దుగా కనిపించిన కీర్తి సురేశ్, ఉన్నట్టుండి బాగా తగ్గింది. తను అనూహ్యంగా బరువు తగ్గి కనిపించడంతో ఆపరేషన్లు గట్రా చేయించుకుందంటూ ఎవరికి తోచినట్టు వాళ్లు మాట్లాడారు. సోషల్ మీడియాలో విమర్శలు కూడా ఎదురయ్యాయి. వీటిపై తాజాగా స్పందించింది కీర్తి సురేశ్. 'ఇప్పటివరకూ నా ఫిట్‌నెస్ గురించి ఎవరితో మాట్లాడలేదు. మొదట్లో జిమ్ అనేది నాకు సంబంధించింది కాదు. నా శరీరానికి వ్యాయామం అవసరం లేదు అనే ధోరణిలో ఉండేదాన్ని. కానీ 'మహానటి' తర్వాత వచ్చిన గ్యాప్, నా గురించి నేను ఆలోచించుకునే అవకాశాన్నిచ్చింది. వర్కవుట్లు మొదలుపెట్టి కేవలం 9 నెలల్లో పది కేజీలు తగ్గాను. లావుగా ఉంటానంటూ నన్ను బాడీ షేమింగ్ చేసినవారందరికీ సరైన సమాధానమిచ్చాను. ఒకప్పుడు జిమ్ అంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. ఇప్పుడు జిమ్ చేయకపోతే ఏదోలా ఉంటుంది. ఇది అలవాటుగా మారడం బావుంది. ఒకప్పుడు చీరలోనే అందంగా ఉండేదాన్ని. ఇప్పుడు మోడ్రన్ డ్రెస్సుల్లోనూ ప్రశంసలొస్తున్నాయ్' అంటూ చెప్పుకొచ్చింది కీర్తి సురేశ్.

## ఊహకందని
# లవ్ స్టోరీ..

బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కాక్టెయిల్-2'. షాహిద్ కపూర్, కృతిసనన్, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా ముంబయిలో ఈ టీమ్ ఓ మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో రష్మిక మాట్లాడుతూ.. కృతిసనన్ చాలా హాట్‌గా ఉంటుందంటూ ప్రశంసలు కురిపించారు. "కాక్టెయిల్-2' చాలా భిన్నమైన చిత్రం. ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. ఆమె చాలా హాట్‌గా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో మరింత అందంగా కనిపిస్తుంది. ఇక మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరోస్థాయిలో ఉంటుంది. ఈ డిఫరెంట్ లవ్‌స్టోరీని అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటివరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి అప్డేట్స్ ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇందులోని ప్రతి సన్నివేశం ఓ అద్భుతం" అని రష్మిక అన్నారు. ఇక ఈ సినిమాలో కృతి, రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్టు ఎప్పటినుంచో టాక్ వినిపిస్తోంది. ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రానున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. హోమీ అదజానియా దర్శకత్వంలో 'కాక్టెయిల్-2' రానుంది. 2012లో దీపికా పదుకొణె, డయానా, సైఫ్ అలీఖాన్‌లు నటించిన 'కాక్టెయిల్' చిత్రానికి సీక్వెల్‌గా 'కాక్టెయిల్-2' రూపొందింది. జూన్ 19న సినిమా విడుదల కానుంది.





# ఆవేశంతో స్పందించకండి

తమిళనాడు రాజకీయాన్ని యాభై ఏళ్లుగా శాసిస్తున్న ద్రవిడ పార్టీలకు దళపతి విజయ్ గట్టి షాక్ ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించి, సీఎం అయ్యారు. మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించి, శాఖలను కేటాయించారు. అయితే పలువురు మంత్రులకు కేటాయించిన శాఖలపై కోలీవుడ్‌లో నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. ముఖ్యంగా ఫిల్మ్ టెక్నాలజీ, సినిమాటోగ్రాఫ్ చట్టం మినిస్టర్‌గా రాజ్ మోహన్‌ను నియమించారు. అనుభవంలేని వ్యక్తికి ఆ శాఖను కేటాయించడం నిరుత్సాహపరుస్తోందని బాగా కామెంట్స్ వినిపించాయి. ఈ కామెంట్స్‌పై ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శక నటుడు రాఘవ లారెన్స్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. 'మన ముఖ్యమంత్రి, స్నేహితుడు సీఎం జోసెఫ్ విజయ్ ఖచ్చితంగా ఎంతో జాగ్రత్తగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారని నేను నమ్ముతున్నా. దయచేసి ఆవేశంతో స్పందించకండి. చిత్ర పరిశ్రమ సంక్షేమం కోసం మంత్రి రాజ్ మోహన్ తనవంతు ఉత్తమ కృషి చేస్తారని నేను నమ్ముతున్నా' అని రాఘవ లారెన్స్ చెప్పుకొచ్చారు.